డాక్టర్ పట్టాభి.

(జీవితచరిత్ర.)

రచయిత:

మల్లాది లక్ష్మీనరసింహశాస్త్రి



ప్రకటనకర్త:

పసుపులేటి బాపిరాజు,

శ్రీసత్యనారాయణపబ్లిషింగ్ హౌస్,

రాజమండ్రి.

1945.

[వెల 0—8—0

ప్రతులు: **1000**.

డి. 15—4—1946.

శ్రీ శారదాముద్రణాలయము,
భట్నవిల్లి, అమలాపురంతాలూకా,
తూర్పుగోదావరిజిల్లా.

ము. జీ. 81.

తొలిపలుకు

ఆంధ్రమహాశయులారా!

నేడు భారతదేశమం దేదిశకు తల ద్రిప్పినను రాజకీయ వాతావరణము సర్వతోముఖముగ విస్తరిల్లి భారతప్రజానీకమును నిరంతర మాశ్చర్యమగ్నమానసులఁ జేయుచు నీవిశాల భారతసామ్రాజ్యమహావృక్షము నుఱ్ఱూత లూగించుచున్నది. ఆతరువరంబు తనశాఖాహస్తంబులను నల్వంకలకు సాచి యందందు నిరూపింపదగు నంగుళీయంబులను నుపశాఖలచే నొక వంక సంపూర్ణస్వరాజ్యవాంఛాలతను, వేరొక వంక ప్రత్యేకాంధ్రరాష్ట్రనిర్మాణకాంక్షావేశలతను, మఱొకవంక హిందూ ముస్లిమ్‌సమ్మేళావశ్యకతాలతను, ఇంకొక వంక జాతీయమహాసౌధమునకు గీటురాయి యనందగు నిర్మాణకార్యక్రమకలాపలతను దనవైపునకు ద్రిప్పుకొనఁజూచుచు నేవంకకును బోలేక గిర గిర దిరుగుచున్నది.

నల్వదికోట్ల భారతీయులలో నేకొందఱో దక్క తక్కిన వారంద రాశాఖోపశాఖలఁ బట్టుకొని యనుసరించుచు నల్లాడుచున్నారు. అందు లెక్కించి చూచిన నాంధ్రులు రెండు కోట్లకు పైబడి కన్పట్టుచున్నారు. అచ్చటకూడ నొకరి నొకరు కలిసికొనజాలక గన్నిటిసైగలతో ఆకలిమంటలతో కొందరును నధికలాభాలతో, అత్యాశాపూరితహృదయాలతో గొంద

బును, కల్పలతాసదృశం బగు సమున్నతాభూజమును రెంటింటి క్రింద దెగనరికినగాని ముక్తి లేదను నల్లకల్లోలమున గొందరును జాతీయసమరాంగణమహాప్రస్థానమునందే యనంతసుఖంబు నందుచు నానందసాంద్రచిరకల [illegible] భోగలాలసులై నాలికి రానిస్థానమని తోడిసోదరుల పనులకు బలవంతముగ లాగయత్నించుచు గొందరును, ప్రభుత్వసంబంధమున స్వారాజ్యతారకమంత్రజపప్రసక్తి [illegible] త్వరితో నున్న తోడిసోదరుల విముక్తికై యుష్ణకష్టములు బడుచు కొందఱును పలుబాములకు గురియగుచున్నారని [illegible] తెలుంగని విషయము కాదు.

ఏది యెట్లున్నను కపటప్రజాస్వామికప్రభుత్వనాటకము నందు ప్రధాన, అప్రధానపాత్రలను స్వార్థపరత్వమున యథోచితముగ నిర్వహించు దురభిమానపూరితహృదయులైన భారతీయులే కొందఱు పదవీవ్యామోహతత్పరతను, పాశ్చాత్య నాగరికతావేశనిబద్ధితమైన బుద్ధిలేశమునను, [illegible] కమున తాటోటములు పల్కుచు, [illegible] మధ్యమధ్య నాడుచు మానవప్రపంచకమున కే మహాహాని గల్గించుచున్నారు. ధర్మ నాధర్మముగను, సత్యమసత్యముగను నిరూపింపజాలు విశ్రుతమనీషాధురంధరులు స్వార్థపరత్వమున జగన్నాటకసూత్రధారుడు వారేనని నిరూపణ జేయ సమర్థులై తొక్కిసలాడుచున్నారు. [illegible] సత్యమార్గాన్వేషణమున మానప్రాణముల నైన నర్పించు నాపూనముగల ధీశాలురు పలువెతల బొందుచున్నారు.

అట్టివారిలో నీపిఠాలాంధ్రమున వేల్పుటిట్టైన నేదు రీదజాలు గంభీరహృదయులు, సర్వసంగపరిత్యాగులైన దరిద్రనారాయణులు, త్యాగధనులు, పవిత్రశీలురు, ఉదారహృదయులు మాతృదాస్యవిమోచనాభారధురంధరులు పలువురు గలరు. వారిలో నొకడు బృహస్పతితో డీకొని వాక్కలహము మహాశాంతముగ జరుపగల విద్యాశిరోమణియు, మఱొకడు సప్తసముద్రముల నవలీలదాటగలప్రజ్ఞాచతురుడు, రాష్ట్రపతులన్నైన తౌష్ట్రములుగ నెంచి ఈసడింపగల మేధావియు, ప్రపంచమందలి జీవకోటినంతను తనరసనామృతముచే నొక్కతాటికకు ఉపన్యాసవాగ్ఝరీవేగమున నాకర్షింపగల మహావక్తయు నిట్లే తెలుగుసోదరులు ఆంధ్రాకాశమున మిణుకు మిణుకుమను నాశాజ్యోతుల నింపి యాంధ్రమాతను బంగారు పల్లకిపై నెక్కించి ఇటు రాయలసీమను అటు చాళుక్యసీమను నర్ధసిమేషమున సంగాంగిభావమును పెంపొందించి యాంధ్రౌన్నత్యమును

“బ్రతికి చెడినట్టి ప్రాగ్గౌరవప్రపత్తు
లూరికే పోవు తల్లి! యెవ్వారికైన”

అను చాటువాక్యచలోక్తులతో తెనుంగుసీమను నింపగలట్టి రాజకీయవిజ్ఞానులును విద్యావైశద్యమున ప్రాచ్యప్రతీచీఖండముల పేరెన్నికగన్న యాంధ్రమాత బిడ్డలలో నందందు సృష్టికర్తనుగుడ నార్థికజీవితమున తలదన్నిన పవిత్రమూర్తు

లును నున్నారు, అందుచే నట్టి మహనీయుల జీవితచరిత్రము
లను మాతృభాషలో వెలువరించు దలంపున సింహావలోకన
మొనర్పగనే యెటనుండియో మాదృష్టిపథమున నొక తెనుగు
నాయకుడు కారాగారవాతాయనమునకు ఘనాదిరాజు యన
దగినట్లు కాలమును గడపిన దేశసేవాధురంధరుడు సాక్షాత్క-
రించినాడు. అతడే కృష్ణామండలమున నెందు దిగంతవిశ్రాంతి
నొందిన పట్టాభి. ఇట్టివారిజీవితచరిత్రము నాంధ్రబాలురు కీర్తి
పండితులు, ఉపన్యాసకులు, వారు వీరననేల జగమంతయు
చేతబట్టి తలలూచి యమందానందసంతోషభారమును పొందు
మనను నుదారభావముతో నింతదనుక వెల్లడించిన తెనుగు
నాయకుల చరిత్రములకంటె నుత్తమపథమున కేవలము రాజ
కీయవేత్తలైనవారి చరిత్రములను వ్రాయించి ప్రచురింప నడు
కట్టి దీని నాటవజాతిరత్నముగ బ్రచురించితిమి. ఆంధ్రసోదరు
లింకను మొంగిలిభాషలను విడనాడి సత్వరాంధ్రరాష్ట్రనిర్మాణ
యత్నమును సిద్ధింపజేయు ఘంటాపథమును నిర్మింపుచునుం
దురుగాత.

ఇట్లు,
ర. చ. ... శ.

ఉపక్రమణిక.

'సుతలపూరితంబు లగు
నూతులు నూఱిటికంటె సూనృత
వ్రత! యొక బావి మేలు; మఱి
బావులు నూరిటికంటె నొక్క స
త్క్రతు వది మేలు; తత్క్రతుశ
తంబునకంటె సుతుండు మేలు; త
త్సుతశతకంబు కంటె నొక
సూనృతవాక్యము మేలు; చూడఁగన్'

ఈయమృతోపమానమైన పనసచ్ఛ మీనాటి కించుమించుగా తొమ్మిదివందలయేండ్ల క్రిందట నొక సరస్వతీపుత్రుఁడు తనయనుభవమనెడు బంగారుశిలాఫలకమున చిత్రించి భరతఖండమందలి భాగ్యసీమలలో నొక్కటియగు తెనుగుసీమ నెన్నుదుట నల్వంకలకు గానవచ్చుపగిది. భారతకథావీథిలోని తొలిప్రాంగణమున వ్రేలాడఁగట్టి తనపాండితీగరిమ యను మెఱుంగురవ్వ దిద్ది యేనాటికిని మాలిన్యము నొందకుండ, తన యశశ్చంద్రికయను తెఱ నొకమాదిరిగ గప్పి క్రిందికి జారకుండ తనసాహితీపాంకమును బోటుపెట్టి, యన్యు లెవ్వ రపహరింపకుండ నన కవితాపుత్రికను కాపుపెట్టి, యంతతో విరమింపలేక తత్ప్రాంతప్రదేశములందును, పసరములందునుతన

సహచరుల నిర్వాణము స్పష్టంగా నిలిపి నూతనాస్త్రమూ రాచిత్రి
మును బూజు దులిపి, సుస్వరిత నిర్మించి భావి కాలమునకు అందె
నెట్టియవరోధము గలుగకుండ తత్పూర్వ్యమున శిలాశాసనము
లను భటులనునిల్పి యమృతధారాప్రశస్తంబగు తెనుగుహృదయంబు
నెత్తి తేనె చినుకుల చిలికి గగనవీధి కెగసినాడు. నేటికిని యీ
ఫలకము తెనుగుసీమను సర్వకాలము గప్పట్టించు నాంధ్రపుత్రులను
హర్షసాగరవీచికల ముంచుచునే యున్నది.

కాని యీ మహనీయుని యాశీర్వాదప్రభావమో, ఆంధ్రమాత చేసిన పూజాఫలమో, ఆంధ్రుల ప్రాచీనపు ఔన్నత్యముం దెలుపు జయపతాకచిహ్నమో, ఈనాటికిని యాంధ్రక్షేత్రమున ప్రతికాలమందును, పుణ్యాత్ములు, పవిత్రజీవనులు, త్యాగమూర్తులు, ఉదారస్వభావులు, ధన్యచరిత్రులు పరమపతివ్రతాలలామలు, వీరాగ్రేసరులు, భక్తశిఖామణులు, మహావిద్వాంసులు, మహామతకర్తలు, నవీననాటకకారులు, నవనవోన్మేషప్రతిభావంతులు, కర్మయోగులు, త్యాగధనులు, పుట్టి తమ జీవితములను ఆంధ్రభాషా సేవకో, ఆంధ్రదేశసేవకో ధారపోయుచునే యున్నారు

అందు గొందరు కేవలజగజ్జేగీయమానయశోవిశాలురై సారస్వతక్షేత్రమున నవీనబీజములను నాటి వాటిని తమరసనామృతముచే బ్రోదిచేసి పోషించి కీర్తివల్లికల నవదిశలకు బ్రాకించి సూక్తముక్తామణుల బంసించి యాంధ్రసోదరుల కందిచ్చినారు గలరు.

మఱికొందరు కేవల వీరాగ్రగణ్యులై తమ భీమబల ప్రతాపమును విదేశీయులకు కూడ చవిఁ జూపించి ఖండఖండాంతరముల సువర్ణహారతుల నందుకొనిన వా రున్నారు. వేఱు కొందరు తమ జీవితములను, ప్రాణములను దేశమాతకే యర్పించి దేశసేవానిమగ్నులై తోడి యాంధ్రుల మన్ననల నొందినవా రున్నారు. వారి నందఱను బేర్కొని వారి కార్యకలాపముల నిట వ్రాక్కుచ్చుట ప్రస్తుతాంశకధనమునకు విరుద్ధమేమో?

నేటి తెనుగుసీమలో విశ్వజగత్తునకు విజ్ఞానఫలదం బని వేదకల్పకము బుట్టిన యాలవాలమని, సంకల్పమాత్రంబుననే సృష్టికిఁ బ్రతిసృష్టి సలిపిన యార్ష సంతతుల ప్రాచీనప్రతిభను నిలబెట్టగల శక్తివంతు లున్నా రని, సత్యమును, అహింసను, రక్షింప దీక్షవహించిన తమపూర్వీకుల ప్రకృతిధర్మలత శుష్కించ లేదని, తెనుగుతల్లి కాండీరవీరులను గన్న వీరమాత యని, శంకరుఁడు, రామానుజుఁడు, మధ్వాచార్యుఁడు మొదలగు మత కర్తల యాశయములు క్రుంగి, కృశించి జీర్ణములు కాలేదని ఋజువు చేయగల మేధావంతులు,సదాచారసంపన్నులు, త్యాగధనులు, పలువురున్నారు. వారిలో రాజకీయప్రాంగణమున తెనుగుపతాకమును కేల గీలించి నిలిచి యాంధ్రమాతకును, భరతమాతకును జయజయధ్వానంబుల సలుపు ధీరులు కొంద ఱున్నారు తెనుగుగడ్డ సజీవమై యున్నది. తెనుగుమాగాణి

ఊషరక్షేత్రము కాదు. తెనుగుబిడ్డ తేజస్సంపన్నుడే గాని దీనుడు కాడు. తెనుగురక్తము మిగుల యహింసాపథమున బడి జీరలు వారినది. ఆంధ్రమాత తన యనుంగుబిడ్డలు కూర్చిన తూగు టుయ్యాలలో నూగులాడి వాడవాడలనూరేగి గౌతమీ కృష్ణవేణీతుంగభద్రాదిపావనోదకముల దానమాడి యాంధ్ర విష్ణువర్ధనుని జేజేలందుకొనుచు నుత్సాహనతిగ్గు సిజాలయం బున జేరి తన గారాబుబిడ్డల కాంధ్రసుధను పంచిపెట్టి ఆంధ్ర విశ్వతల్పంబున సరియైన సరిహద్దుల గట్టుకొని తన ముద్దుబిడ్డ లతో మురిపెంపులాడుచు యాంధ్రరమణీలలామ సువర్ణహార తుల నందు రోజు రానున్నదని యఖిలావని కెరింగింప నల్వంక లకు దన పుత్రరత్నముల నన్యాపదేశంబున పయనమంపినట్లు నమ్మదగిన వార్తాస్రవంతులు జన్మించినవని చాటు దేవమాత లో యున నాంధ్రలోకమున సర్వతోముఖముగ సంస్తవనీయు లైన యాంధ్రపుత్రు లున్నారు. అందొక్కని జీవితము నే మన మిపుడు పఠింపనున్నాము. అతడు భోగరాజు కాకపోయినను భోగరాజు ఆంధ్రమకుటముతో పట్టాభిషిక్తుడు కాలేదుగాని యతడు పట్టాభి.



జననము.

'ద్యుమణి పద్మాకరము వికచముగఁ జేయు
కుముదహర్షంబు గావించు నమృతసూతి

అర్థితుఁడు గాక జల మిచ్చు నంబుధరుఁడు
సజ్జనులు వారె పరహితాచరణమతులు'

పట్టాభిసీతారామయ్య 1880 ప్రాంతమున నాటికి కృష్ణామండలముగను నేఁడు పశ్చిమగోదావరీమండలముగను వ్యవహరింపబడు ఏలూరుతాలూకాలోని యొక పల్లెటిగ్రామ మగు 'గుండుగొలను' లో జన్మించెను. ఇంటిపేరు భోగరాజు వారు ఆంధ్రనియోగిబ్రాహ్మణులు వీరిపూర్వీకులు గ్రామసేవా తత్పరత గ్రామకరణములుగ నుండువారు. వీరి జనకులాగ్రామ మునకు కరణము. సామాన్యగృహస్థు. ధనవంతుడు గాడు. ఆనాడు గ్రామకరణమన్న నేటివలె నొక చిన్న వుద్యోగిగ నెంచువారు కారు. అప్పటికరణాలకు గ్రామలెక్కలు రాయ డంమాత్రమేకాదు. వారిలో గొన్నిచోట్ల మహోద్దండులుండు వారు. ఆపలుకుబడి, ఆపరిపాలనాదక్షత, ఆవితరణము, ఔదా ర్యము, ధర్మనిర్వహణము నేటి కరణాలలో పూజ్యము.

ఆకాలములో నొక్కొక్క గ్రామకరణము ధనవంతు డు కాకపోయినా బొత్తిగా నిరుపేదవాడైనా గ్రామంలో వచ్చే తగవులను పరిష్కరించడంలోను గ్రామంలోకి వచ్చిన అన్ని రకాల అతిథ్యభ్యాగతుల నాదరించడంలోను, పండితులుగాని కవులుగాని యెవరేనా సంచారంవస్తే గ్రామంలోవుండే పెద్దల నందర్నీ పోగుచేసి తృణమో, కణమో ముట్టజెప్పి పంపడం లోను ఒక ఛీమిటి ఆగ్రామానికి అన్నివిధాలా నాయకుడు,

పాలకులన్నై సమస్త కార్యభారాన్ని నడుపుకొనడంలోను కరణానిదే ఆధిపత్యం. చాలామంది గ్రామకరణాలు కృతిస్వీకరణం చేసినట్లు తెలియవస్తోంది. పట్టాభితండ్రి ; ఆగ్రామకరణంహోదాలోనే వుండి గ్రామంలో అందరిచేతా మంచివాడని, శాంతమూర్తని, దాతయనికూడా పేరుదెచ్చుకొన్నారు. ఇప్పటికీ వారిదాయాదులు కొంచబాగా గ్రామంలో వున్నారు. వారున్ను దాతలుగానే పరిగణింపబడుతున్నారు. పట్టాభి అట్టి పేదకుటుంబంలోనే జన్మించాడు. అయితే యతని భావికాలపు ఔన్నత్యం పసితనంలోనే బాటలు వేసుకోవడం మొదలెట్టింది. అదేమి యాచారమో కాని మున్ముందు మహాపురుషులనిపించుకోదగ్గవాడల్లా బహుపేదకుటుంబంలోనే చాలామంది జన్మించటం మనం ఎరుగుదుము. పట్టాభిని కూడా అజాబితాలోనే వ్రాద్దాము.



విద్యాభ్యాసము. పరిణామము.

'వరకృప భృత్యులయందు నిజ
వర్గమునం దనుకూలవృత్తిం గా
పురుషులయందు శౌర్యమును
బుద్ధులయం దనురక్తి బాల్మి స
ద్గురువులయందు గౌరవము
కోవిదులయందు నయంబు రాజులం

పరిజనులందు శౌర్యము మ్రు
గాతులయందు ప్రగల్భభావ మీ
వరుస గళాప్రవీణులగు
వారలయందు వసించు లోకముల్

పట్టాభికి 5 వ యేడు రాగానే తండ్రి పాఠశాల కంపడం మొదలెట్టాడు. చురుకైనవాడు, మేధావంతుడు అవడం చేత రెండేండ్లుగా చేసరికి గ్రామవిద్యాలయంలో నతనికి చదువు పూర్తయింది. పైనచదువు చెప్పించాలి. అక్కడికి దగ్గరగా వున్న యేలూరు పంపిస్తే పసిపిల్లవా డొక్కడూ వుండగలడా? అక్కడెన్ని చూచుగోవాలి? పోనీ తనుగూడా కుటుంబంతో అక్కడే మకాం బెడితే? గడిచే ఎత్తులేదు. అందుచేత కుమారుడు చదువుమీద చూపే శ్రద్ధను ఆతనిలోనిగూఢమై యుండే చురుకుదనాన్ని, చాకచక్యాన్ని ఆయనచూచి సాహసించి యేలూరు హైస్కూల్లో ప్రవేశపెట్టాడు.

పట్టాభి మంచిమాటకారి. ఒకడిజోలీ సొంటీ అక్కర లేదు. తనచదువేమో తానేమో? అంతే. చాలా పొదుపరి అతనికి రెండే చొక్కాలు, రెండే దోవతులు, రెండే ఖండువాలు ఉండేవి. ఒకజత తీరుబాటు సమయంలో వుతికి ఆరేసుకొని ఒకజత కట్టుకొని బళ్ళోకి పొయ్యేవాడు. ఇప్పటికొందరి విద్యార్థుల్లాగ తమవారుపంపే డబ్బు అల్లరి చిల్లరిగా ఖర్చు

పెట్టేసి ధూమ్రమదండాలు, కారాకిళ్ళీలు అలవాటు చేసుకొని పరీక్షల్లో దండయాత్రలు కొట్టే రకంగాదు. ఏటేటా పరీక్షల్లో ప్రతిక్లాసులోనూ ఫస్టుమార్కు నెచ్చుకుంటూ విద్యాధికారుల వల్ల యితరులవల్లా డబ్బును, పుస్తకాలనూ బహుమతులు పొందుతూ తనకు వచ్చిన డబ్బును కూడ బెట్టుకుంటూ 1894లో మెట్రిక్యులేషన్ పరీక్షలో కృతార్థుడైనాడు.

అత డాగర్భశ్రీమంతుడు కాకపోయినా బాల్యమునుండీ తెలివితేటలవల్ల స్వయంపరిశ్రమవలన శ్రద్ధవలన అభివృద్ధి లోనికి వచ్చినాడు. ఇప్పుడు కాలేజీలో చదవాలి. తాను కూడబెట్టుకొన్న డబ్బుతోనూ తండ్రిపంపే స్వల్పధనంతోను ధైర్యాన్నే ఊతగాచేసుకొని బందరునోబుల్ కాలేజీలోప్రవేశించాడు. ఆసమయంలో నోబుల్ కాలేజీలోబ్రహ్మమతాచార్యుడు, పరోపకారపారీణుడూ, మహావక్త ఆయిన బ్రహ్మర్షి సర్. ఆర్. వెంకటరత్నంనాయుడుగారు ప్రధానాచార్యుడు. పట్టాభిలో ప్రతిఫలిస్తూన్న వినయవివేకసంపదను, భావిప్రతిభను ఆయన గురుతించి యభిమానం చూపడం మొదలుపెట్టా డితడినిూద, సదయహృదయుడు, విద్యార్థులను పితృవాత్సల్యంతో లాలించే వాడూ అయిన నాయుడుగారిచే పట్టాభి ఆకర్షింపబడి ఆయన కభిమానపాత్రుడైనాడు. నాయుడుగారు విద్యకీ విజ్ఞానానికీ వినయమునకూ యిచ్చేటంతవిలువను విత్తమున కిచ్చేప్రకృతి కల వాడు కాడనే విషయం తెలుగులోకానికి తేటతెల్లమే. ఆయన

గురుత్వము పట్టాభికి చక్కని విజ్ఞానసంపత్తిని, సమయజ్ఞతను, సరసవాచాలత్వాన్ని ఉదారమతాభిప్రాయాలని సమకూర్చింది. అవి కారణంగా పట్టాభి నోబుల్ కాలేజీలో వేతనం చెల్లింపనక్కర లేకపోయింది. అచట విద్యార్థి బృందంలో జరిగే డిబేటింగులలో తనయసామాన్యమైన బుద్ధికుశలతను, వాక్ప్రౌఢిమను చూపి ప్రతిభావంతుడనే పేరుపొంది 1896 లో యఫ్. ఏ. పరీక్షలో మొదటివాడుగా నెగ్గాడు? అట్టివానికి ఏదీ కొఱత రాదుగదా? పట్టాభిప్రజ్ఞకు కాలేజీలో నాయుడుగారి యింటివద్ద జననీజనకులు మహదానందం పొందట మల్లావుంచి నోబుల్ కాలేజీస్థాపకులు అతనివల్ల తమకాలేజీకి పేరువచ్చినందుకు ఎంతో కులికినారు. అయితే ఆకాలేజీలో ఉండగానే అయాచితంగా అసంకల్పంగా అప్రయత్నంగా ఆమేధాశాలికి శింగరాజు సుబ్బారావు పంతులుగారి విద్యార్థి వేతనం లభించింది. దానితో ముందుచదువు బాగా సాగడానికి అవకాశమేర్పడింది.

అందుచే పట్టాభి యీవేతనంతో చెన్నపురికేగి యచటి క్రైస్తవకళాశాలలో బి. యే. తరగతిలో ప్రవేశించి చదువు ఆరంభించినాడు. అక్కడనూడా విద్యార్థిమండలంలో నేమి అధ్యాపకవర్గంలోనేమి కొలదికాలంలో పట్టాభి మంచిపేరు సంపాదించాడు. ఈనాడు ప్రభుతోద్యోగాలలోను దేశంలోను ప్రతిభావంతులని పేరొంది ఉన్నతోద్యోగులైయున్న చాలా

మంది పెద్దలతని కచ్చేరి సహాధ్యాయులుగా వుండేవారు. మద్రాసులో పట్టాభి యేవిధమైన సభలు జరిగిన హాజరౌతూ అవకాశం దొరకితే తానుకూడా మాట్లాడుతూ వక్త అనిపించుకున్నాడు. ఎప్పుడూ స్కూలుపుస్తకాలే ముందేసుకుని కునికిపాట్లుపడే నేటివిద్యార్థులలో కొందరివలెగాక నిరంతరము దేశీయార్థికాభివృద్ధికి విజ్ఞానదోహదానికి ఉపకరించే శాస్త్రగ్రంథాలు రాజకీయగ్రంథాలు, పారిశ్రామికాది వివిధవిషయికగ్రంథాలనూ చదువుతూ వుండేవాడు. అందువల్లనే ఏవిషయంమీదనైనా ఘంటలకొద్దీ మాటలాడగల ప్రజ్ఞాబాహుళ్యం అలవడింది. అతడిచూపు యెప్పుడూ ముందుకే వుండేది. కాలేజీవిద్య పూర్తి కావడంతోనే పైన యేం చదువుదామా అనే ఆలోచన చేసేవాడు. ఏవిధంగా దేశసేవ మనం చెయ్యగలము! మన తెలివితేటలు, చదివిన చదువు స్వార్థానిక్కాక దేశానికే ఉపయోగపడాలి. అనే వూహా అతనిబుర్రలో నిరంతరం అనేకవిధాలుగా తిరుగుతూ వుండేది. భవిష్యత్తు యిలా వుంటుందని యెవరుచెప్పగలరు.

3

వివాహము

"ఇంచుక ముద్దు లేనగవు
లింపగు నవ్యవిలాససూక్తు ల
భ్యంచితలోలదృష్టియు న
వారుణపల్లవమండలంబు ని

ర్కించు సలిలయానములు
మేలుగ యానవలక్ష్మితోడ వ
ర్తించు మృగాక్షిచందము ల
తిప్రియదంబు ఘటింపజాలదే,

తూర్పుగోదావరీమండలానికి మకుటాయమానంబైన కాకినాడలో ఏకాలంలోనూ కూడా న్యాయవాదవృత్తిలో అందె వేసిన చేతులుంటున్నాయి. గంజాం వెంకటరత్నం పంతులు గారు అనే న్యాయవాదప్రముఖుడు కాకినాడలో ప్రఖ్యాతి నొందిన ప్రజానాయకుడు శక్తివంతుడైన న్యాయవాది. రైతులవిషయంలో అనేకవిధాలుగా పాటుపడే పరోపకారి. అనేకప్రజాహితకార్యాలలో ఉత్సాహాన్ని, అభిలాషను చూపి పనిచేసే ధార్మికుడు. న్యాయంగా ఆర్జన చేసేవాడు. చాలి నంత ధన ముంది. ఇంకా ఆర్జన చేస్తున్నాడు. ఆయనకు పెండ్లి యీడు కొచ్చిన కుమారీమణి ఉంది. పంతులుగారి కామె యేకైకపుత్రిక. పుత్రసంతానం లేదు. ఆకారణంచేత వరా న్వేషణార్థం దేశమంతా గాలించాడు. లభ్యంకాలేదు.

కుమార్తెకు పెళ్ళి చేసితీరాలి. తగిన వరు డెక్కడా లభింపలేదు. ఆయనలోటు ఎంతమాత్రము లేదు. వరుడున్నా డని తెలిసిన చోటికల్లా వెళ్ళాడు. ఆయన మనోనిశ్చయ మేమి టంటే వరుడు విద్యావంతుడై యుండాలి, కురూపి కాకుండా

వుంటే చాలు. ధనవంతుడు కాకపోయినాసరే. ఈకాలంలో ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేయవలసిన తండ్రులుపడే కష్టాలు అతి తం. పంతులుగారు తిరిగిన చోట్లలో ఏదో వంకర గోచరిస్తూనే వుండేది. తగినంత భూవసతివుంటే సాంప్రదాయం సుంచిదిగా కనబడకపోవడం, ఈరెండూ వుంటే గోత్ర మొక్కటవడం, అదీబాగావుంటే వరుడు సిరాసేదారు కావడం, విద్యాదిసుగు ణాలతో వెలసివుంటే యంగవై కల్యం, ఇవన్నీవున్నచోట కడితే అర లకారంవరకూ కట్నం ఆశించేవాడు కావడం ఈపరిస్థితు లన్నీ జూచి విసిగిపోతున్నారు.

ఇక జిల్లా వ్యవహారం కాదని తెలుగు దేశంలో వున్న కళాశాలలమీద దృష్టినిగుడించి అన్నిటినీ యుజూంచారు. లాభం లేకపోయింది. మద్రాసుప్రయాణం గట్టి, అధికారులతో మా టలాడి తెలుగువిద్యార్థుల లిస్టుతీసుకొన్నారు. అన్నీ కాలేజీలు అయిపోయినాయి. క్రైస్తవకళాశాల ఒక్కటే మిగిలివుంది. అక్కడకు వచ్చి సమాచారం వాకబు చేశారు. ఆకాలేజీలో వుండే తెలుగువిద్యార్థులలో రూపంలోను, చురుకుతనంలోను సద్వర్తనలోను, విద్యాప్రతిభలోను, దిట్టమైన పట్టాభికి యిచటి ప్రిన్సిపాలుసలహామీద పిల్లనియ్యడానికి నిశ్చయించి ఆవార్తను వరుని తలిదండ్రులకు తెలిపినారు. పంతులుగారు సదసద్వివే కము, వ్యవహారదక్షత కలవారు కావడంచేత ధనవంతునికి తలయొగ్గక విత్తహీనుడైనా 'విద్యావినయసంపన్నో' అని శాస్త్రంకాబట్టి ఇతడే తనకూతురుకు తగినవాడని నిర్ణయించు

కున్నారు. ఈసంబంధాన్ని నిశ్చయించినందుకు బంధులోకమంతా ఆయన తెలివికి, సద్గుణానికి ఆనందించింది. వధువు మాట చెప్పాలా?

వివాహం చాలవైభవంగా జరిగింది. శ్రీవెంకటరత్నంగారు పిఠాపురంమహారాజావారి స్నేహితులు కావడంచేత రాజావారి యేనుగును తెప్పించి యంబారీమీద వధూవరుల నెక్కించి కాకినాడవీధులలో ఊరేగింపు ఉత్సవం జరిపించారు. ఆనాటి నుంచి యాతణ్ని గృహలక్ష్మితో బాటు భాగ్యలక్ష్మికూడావరించింది. రోజులు తిరిగబడ్డాయి. పట్టాభి బీదవాడైతేనేమి అదృష్టవంతు డయ్యాడు. పంతులుగారు నీయిష్టమువచ్చిన యే ఉన్నతవిద్యకైనా నేను డబ్బిస్తాను. చదవమనడంచేత బి. ఏ. పరీక్షలో కృతార్థుడు కావడంతోటే అక్కడే యం. బి.బి. యస్ పరీక్షకు చదవ నారంభించారు.

బుద్ధిమంతునకు సాధ్యంకానిదేదీ వుండదని ఘంటాపథంగా చెప్పవచ్చునుగదా! అలాటప్పుడు డీలాకాయి లోకాయి పరీక్ష ఓలెక్కా? 1921 లో ఉన్నతవైద్యవిద్యాపట్టభద్రు డయ్యాడు. మేధావంతునిబుద్ధి యేవిషయంలోనైనా ప్రత్యేక ప్రాభవాన్ని చూపుతూనే వుంటుంది. ఆరోజుల్లో ఉన్నతవైద్యవిద్యాపట్టభద్రులలో పట్టాభి యతీతమైన శక్తివంతుడని కొలదికాలంలోనే పేరుసంపాదించాడు. వైద్యవృత్తికిముఖ్యంగ

వుండవలసినది రోగనిదానం. రోగనిర్ణయం చెయ్యలేనివాడి దగ్గిర యెన్నిమందులున్నా పరికరాలున్నా ఏమిప్రయోజనం లేదు. ఆవిషయంలోను, ఔషధనిర్ణయంలోను ఉద్దండుడని పేరుపడ్డాడు.

౪

వృత్తి—ప్రజాసేవ.

'అతనికి వార్థికుల్య యగు
నగ్నిజలం బగు మేరుశైల మం
చితశిలలీల నుండు మద
సింహము జింకపిల్లంగుఁ దాల్పుఁ గ్రో
ధితఫణిపూలదండ యగు
భీష్మవిషంబు సుధారసం బగుఁ
క్షితి జనసమ్మతం మగు సు
లీల మ దెవ్వనియందు శోభిల్లుఁ'

మన దేశంలో 20 శతాబ్దంలో వైద్యవృత్తిలో నుండేవా రెక్కడ చూచినా తండోపతండాలుగా కనుపిస్తారు. అయితే వీరందరికి యీ వృత్తివల్ల పొట్టగడుస్తోందని చెప్పలేము. కేవలం వైద్యం చెయ్యడంలో ప్రజ్ఞగలవానికే రాబడి వస్తోందని చెప్పలేము. ఒక వైద్యుడికి వచ్చిన మందుల బంగీలు

అన్నీ తిరిగి స్వస్థలమే చేరుకుంటాయిట. మరో వైద్యుడు గచ్చాకుబుచ్చాకు మందులిస్తే లక్షలు గడిస్తాట్ట. ఈవృత్తికి పెట్టుబడి పెట్టి వృత్తే మానుకున్న వారూ వున్నారట. ఈవృత్తిలో కొందరికి నాచేతిమాత్ర వైకుంఠయాత్ర అనేపాట వారి బోర్డుమీదో మొహంమీదో వ్రాసే ఉంటుందట. కొందరు సంచీలో గల్లుమంటే యింట్లో గొల్లుమనిపిస్తారట. అందుకనే వైద్యునికి చేతి చలవ ఉండాలంటారు. వైద్యుల్లో కొందరు రోగికి పెట్టుబడికూడా పెడతారు. కొందరు రోగినిచూడ్డానికి నడిచేవస్తారు. మరికొందరు రోగిని చూడ్డానికరటూలో వస్తారు. మరికొందరు డాబుగా జట్కా- సిలవండి అంటారు. ఇదివరకే గడించినవాడైతే ఇద్దరుకాంపౌండర్లతోను కారుమీద వస్తాడు.

మనపట్టాభి కల్లాంటి ఆడంబరాలు లేవు. అపవాదలు లేవు. ఆదినుంచి రోగనిదానం బాగా తెలిసినవాడనీ, ఫీజు కూడా సరసంగానే వుంటుందనీ కటువుమనిషిగాదని పేరు పడడంచేత వృత్తికూడా చాలాసాఫీగా నడవ నారంభించింది. ఎక్కడ వుచ్చుకోవాలో ఎక్కడ మానెయ్యాలో ఏసమయంలో గుంజాలో ఏసమయంలో చేవాసలాలో ఎప్పుడుబిగబట్టాలో బాగా ఎరిగి మసిలేవాడు. వృత్తిలో సమర్థుడైనట్లే సంపాదనలోకూడా సమర్థుడే. ఆదినుంచీ పొదుపు అతడికలవాటు. ధనార్జనలో నేర్పు, సవ్యయముగాను, జాగ్రతగాను ఖర్చు

చేసే పరిజ్ఞానము అలవాటు చేసుకున్నారు. స్వతంత్రంగా వైద్యవృత్తిలో ధనము సంపాదించుకోగలమనే ధైర్యం వుండి గనుక గవర్నమెంటు ఉద్యోగానికి ఆశించ లేదు. ప్రజాహితసమాజానికి ఆత్మస్వాతంత్ర్యానికీ ఎక్కువ అవకాశం కల్పించుకున్నారు. స్వాతంత్ర్యవాంఛ అతనిలో బాల్యమాదిగా నెలకొని వున్నది, లేకపోతే ప్రభుత్వోద్యోగమే ఆశిస్తే ఇప్పుడు నెలకు నాల్గు వేలరూపాయల జీతంపుచ్చుకొనే వైద్యుడుగానో వుండేవారు. రోగ పరీక్షలో హైదరాబాదులో వున్న మేజరునాయుడుగారికి మన పట్టాభి తుల్యుడని యెంతమంది వైద్యసోదరులో అంటూ వుంటారు. దేనికైనా మంచిరోజులు రావాలిగదా!

పట్టాభి పదవీవ్యామోహం కలవారు కారు. ప్రజాసేవాభిలాషి. వైద్యవృత్తిని సునిశితప్రజ్ఞతో సాగిస్తూనే అతను మన దేశంలో జరుపబడే మహాసభలలోను, రాజకీయసమస్యలలోను, రాజ్యాంగవ్యవహారములలోను పాల్గొని తత్సంబంధీకులకు అమూల్యసలహాల నందిస్తూ కార్యకలాపాన్ని తనచేతిమీదుగా నడచినా యెప్పుడూకూడా సభాధ్యక్షపీఠము నలంకరింప నిష్టపడేవారు కారు.

ఒకప్పుడు కొంతకాలంక్రిందట గంజాంమండలంలో బరంపురంలో ఆంధ్రరాష్ట్రమహాసభ కధ్యక్షత వహించినపుడు "నాకీసభాధ్యక్షపదవంటే ఏమో ఇష్టం వుండదు. నూటికి

కోటికి మెప్పుదేనా సిద్ధపడ్డానా అద్దైనా మిత్రులంబలవతం మీదనే" అన్నాడు. రాజ్యాంగవిషయాలంటే చిన్నతనంనుం చీ ఆసక్తి మెండు. విద్యార్థిగా ఉన్నప్పుడు కాలేజీడిబేటింగుల లో ఏదేనా రాజకీయసమస్య వచ్చిందంటే ఆనాడు నిర్మొగ మాటంగా ఘంటుగా ఉరుముతూ ఉపన్యసించేవాడు. ఆలాంటి సమయంలో అధ్యాపకు లందరూ ఇతడు భావిలోగొప్పరాజ్యాం గవేత్త కాబోతాడనుకునేవారు. దేశీయ విదేశీయ రాజ్యాంగ తంత్రాలను వెల్లడించే గ్రంథాలను చాలాశ్రద్ధతోను, పట్టు దలతోను చదివి యంగలి విషయాలను అవగతం చేసుకునే వాడు. శాసనసభలలో సభ్యులుగా వుండే చాలామందికి రాష్ట్రవ్యవహారసంబంధ చట్టాలను చర్చలు చేసేకాలంలో వా టికి సంబంధించిన సర్వవిషయాలను పూర్వాపరసంబంధముల తోడ జర్చించి క్రోడీకరించి వివరములు లెక్కలతోసహా సమ కూర్చి అందజేయడం పరిపాటయిపోయింది. అట్లాసలహాల పొంది తృప్తిపొందినవారిలో పట్టాభిమామగారైన వెంకట రత్నంపంతులు, కృత్తివెంటి పేరాజుపంతులు మోచర్ల రా మచంద్రరావు, మొదలయినవారు.

వారు పట్టాభిగారివల్ల పొందిన సలహాలను శాసనస భల్లో చర్చిస్తుంటే ఆభవసమంతా ఊగిసలాడేది. తెనుగుజి ల్లాలలో కృష్ణామండలం దేశంలో ఏనూతనోద్యమం వచ్చినా ముందంజవేసి పరవళ్ళు తొక్కుతుంది అందులో మచిలీపట్టణ

మని ఖ్యాతినందిన బందరు మహానీను; 1910 సంవత్సరంలో వంగ రాష్ట్రవిభజన జరిగినప్పుడు మన దేశంలో బయలుదేరిన వందే మాతరం మహావిడిసందర్భంలో జాతీయప్రబోధం కలిగించిన వారిలో బందరునాయకులే నాయకత్వం వహించారు. వారిలో ప్రధానులు కీ. శే. వల్లూరి సూర్యనారాయణరావు కృష్ణా పత్రికాధిపతులైన ముట్నూరి కృష్ణారావుపంతులు, కోపల్లె హనుమంతరావు, కాశా శ్రీరామశాస్త్రి, పట్టాభిసీతా రామయ్యగార్లు.

ఈముతాహారంతా పత్రికలమూలంగాను, ఉపన్యాసా లవల్లను, హరికథలు మొదలైనవాటినల్లా ప్రచారంజరిపి, ఎక్కువగా తెనుగువారికి రాజకీయచైతన్యం కలిగించారు. ఆసమయంలోనే పట్టాభిగారు జాతీయమహాసంస్థయొక్క నిర్మాణ కార్యక్రమంలో చేరికైన జాతీయవిద్యను ప్రవేశపెంచేందు కు పెద్దలసహాయంతో బందరులో జాతీయకళాశాలను స్థాపించారు. అదే నేటియాంధ్రజాతీయకళాశాల. ఆయన యాజమాన్యంలోనే చాలాకాలం నడిచింది. తీరిక వేళలో కళాశాలావిద్యార్థులకు బోధకుడుగాకూడా వుండేవారు. అంతేగాక కోపల్లె హనుమంతరావు, పట్టాభిగారున్ను కలిసి జాతీయవిద్యయొక్క రూపతత్త్వాలను నిర్వచించే గ్రంథంకూడా వ్రాశారు.

పట్టాభిగారు మన దేశంలో హోమ్‌రూలు ఉద్యమాన్ని మనదేశంలో ప్రచారం చేయడానికి వచ్చిన అనిబిసెంటమ్మకు

కుశిక్షాజ్ఞానం గొప్ప [illegible]లో పనిచేశారు. ఆమె పట్టాభి లోగల విద్యావిజ్ఞానపరిశ్రమను, వివిధవిషయపరిజ్ఞానసంపదను, రాజకీయరంగ ప్రతిభావైశిష్ట్యమును చూచి మిక్కిలి ఆదరం అతనిపై చూపుతూండేది. ఈయన స్థాపించిన జాతీయసంఘానికి గొప్పధనసహాయం చేసింది. [illegible]మ్మకు పట్టాభి అంటే ఎంతో గౌరవము. మూర్తీభవించిన [illegible] పాండిత్యవిజ్ఞానమే.

ఈ పట్టాభిసీతారామయ్యకు సహకారోద్యమము అంటే ప్రాణం. సహకారోద్యమంవల్ల దేశము అనేకవిధాలుగా వృద్ధిలోనికి తేవచ్చునని ఆయన నమ్మకం. మనదేశమున సహకారోద్యమం ప్రవేశపెట్టినప్పటినుంచీ ఆయన ఉద్యమాని కన్నివిధాల తోడ్పడాలో అన్నివిధాలా పనిచేశారు. పత్రికాప్రచారంవల్ల నలుమూలలకు ఉద్యమాన్ని తీవ్రంగా ప్రాకింపవచ్చునని “ఆంధ్ర సహకారపత్రిక” అను పత్రికను స్థాపించి తానే సంపాదకుడుగా వుండెడివాడు. పాశ్చాత్యదేశాలలో నెక్కడెక్కడ ఈయుద్యమం విరివిగావుందో, ఎన్నివిధములుగా దేశాభివృద్ధి కది ఉపకరిస్తూందో సహకారపద్ధతి ప్రకారంగా నడిచే యెన్నిసంస్థలు ఎక్కడెక్కడ స్థాపించబడి యెట్టి మహోన్నతదశ నందినవో తెలుపుతూ సంపాదకీయ వ్యాసాలలో వ్యక్తీకరించేవాడు.

అంతేగాక పట్టాభి విశేషప్రయత్నంచేసి సహకారప్రచారంముఖ్యంగా ప్రజలకు నచ్చచెప్పి బందరులో కృష్ణాకో-ఆపరేటివ్ బ్యాంకును స్థాపింపజేశాడు. ఇదిప్పుడు చాలా ప[illegible]గా

మూలలో సహకారపరపతిసంఘములను, స్టోర్సు మొదలగు ప్రజోపయోగకరములైన సంస్థలను నిర్మాణించారు. 1937 వ సంవత్సరంలో ఆంధ్రరాష్ట్రసహకారమహాజనసభ ముందు వేసంగిలో నిండుపందిరిలో పట్టాభిగారిఅధ్యక్షతక్రింద పశ్చిమ గోదావరీమండలములో నొవ్వూరుతాలూకా పనివేదలలో జరుపబడింది. ఆయన అధ్యక్షపీఠమునుండి వచించిన ఉపన్యాసములో చెప్పిన విషయాలు విన్నా చదివినాయతనికి ఈ ఉద్యమంలో ఎంతయనుభవంవుందో చెప్పజాలడంత కష్టంకాదు.

ఆయధ్యక్షపీఠములో నుండి లేచి యాయన ముక్తకంఠంతో సహకారోద్యమముయొక్క పరిణామపరంపరలు, రిజర్వు బ్యాంకు-రూరలు బ్యాంకింగ్, దీర్ఘవాయిదా ఋణములవలన కలిగే లాభాలాభములు, ల్యాండుఎలినేషనుచట్టము, కమర్షియల్ బ్యాంకులు-అవి పనిచేయవలసిన క్రమపద్ధతులు, కో-ఆపరేటివ్ ఉద్యమము-దానిలో రైతుప్రణాళిక, దానిలోనే కాంగ్రెసుప్రణాళిక వాటి నిలకడలు మొదలైన విషయములను గూర్చి గంభీరోపన్యాసమును గావించినారు.

మఱియు నితరరాష్ట్రములందువలెనే మనరాష్ట్రములో గూడ నీసహకారోద్యమము సాంఘికోద్యమముగా నారంభింపబడినను, తుదకు ప్రభుత్వంవారిపాలనాశాఖలలో నొకశాఖగా పరిణమించినదనియు నది భావిదేశసౌభాగ్యసౌధమున కొక

సోపాన మనియు, ప్రజాసేవకులు సేవాభావముతో దీనిని చేప ట్టిరనియు వారు బ్రిటిష్‌దాస్యగాను పాస్ట్‌మనుష్యులుగాను ఏర్పడి రనియు వివరములతో నొక్కి వక్కాణించెను. పై విషయముల నుగూర్చి చౌకబారుమాటలు చెప్పక కేవలము వాని ఆదా య వ్యయములు మొదలైన లెక్కలను అకాట్యైనలుతో గూ డ వివరించునప్పు డచట్టి సేవకులు పట్టాభిగారిప్రతిభకు నిర్వి ణ్ణులైరని చెప్ప టతిశయోక్తి కాదు.

అంతటితో నాయన ప్రజాసేవాదీక్ష పూర్తి కాలేదు. మన దేశంలో సంస్థాన ప్రజామండలి యొకటి కలదుగదా! దానికి చాలాయేండ్లు పండిత జవహరులాల్ నెహ్రూ అధ్య క్షుడుగానుండి సంస్థానప్రజాపౌరస్వాతంత్ర్యానికి చాలా పా టుబడ్డాడు. ఆయనకుఁ బిమ్మట సంస్థానప్రజామండలికి నవసా రాలో జరిగిన సమావేశంలో పట్టాభిగారు అధ్యక్షుడుగా నెన్నుకోబడ్డారు. ఆంధ్రులలో నిట్టిపదవిని బొందినవారిలో నితడే ప్రథముడు. తాను అధ్యక్షపదవిలో నున్న కాలంలో దక్షిణాది సంస్థానములలోను, మఱి యితరసంస్థానాలలోను, అన్ని సంస్థానాలలోను, సంచారంచేసి ఆయా సంస్థానప్రజల కష్టపరంపరలను విచారించి తెలిసికొని వారిహక్కులను రక్షిం చుటకు వారిలో స్వాతంత్ర్యస్వాభిమానములను రేకెత్తించు టకు, జాతీయోద్యమబీజములను నాటుటకు వివిధవిషయము లపై ఉపన్యాసముల నిచ్చుచు ప్రచారమును సాగించి యా సంస్థానప్రజల మన్ననలను బడసినాడు.

గ్రంథరచన.

'భువనమునఁ బూర్వసంభృతపుణ్య[illegible]
యనుచు నుదయంబు గాంచిన [illegible]
వనము పురమగుఁ బరు [illegible]
రవనినిధిరత్నపూర్ణయై [illegible]'

ఆంధ్రదేశంలో సుమారు పదునెన్మిదవ శతాబ్దం [illegible] సారస్వత సేవ పలువిధములుగా చేయబడుతూ [illegible]. [illegible] ప్రారంభంలో కవికోటి [illegible] విశిష్టభాగాలను [illegible] గ్రంథకర్తలు గ్రంథరచనా [illegible]. [illegible] పరిపాలనారంభమునుండి [illegible] భాషాంతరీకరణం మూలకంగా మన దేశంలోని [illegible] మొదలు ఆసరుకులో కొంత [illegible]. మొగలు సామ్రాజ్యమువిచ్ఛిన్నమై [illegible] మన దేశాన్నానుకునే ఉద్దేశంతో [illegible] కడుగుపెట్టిపెట్టడంతోనే మన దేశంలోని [illegible] విషయికగ్రంథాలపై [illegible] పడింది. [illegible] దొంగవాకిటకు మంచంవేసి మన [illegible] మోడలమీద తమ దేశాల [illegible]. మన వాళ్ళు రాచకీయపు టల్లకల్లోలంలోపడి [illegible]

ముంచుకొచ్చినదో వారూచుకొని గొల్లు మన్నారు గొంగ పడిన యూరోప్లల్లకు కుక్క ముగిసినట్లు. అప్పటినుంచి మనకు పాశ్చాత్య సారస్వతమే గతైంది. ఇంతకూ చెప్పొచ్చే దేమిటంటే రాజకీయసారస్వతం మనకీనాడు మృష్టాన్నమైంది.

అటువంటి దిగ్గజలసమానులు మనలో లేకపోలేరు. కాని మనుగువారు తెలివితక్కువవాళ్ళు అనుకొనే కొందరు మూఢులుబయలు దేరినారు పలుకుబడిని, సక్రమజిజ్ఞాసలనీ ప్రయోగించి మనకు రావలసిన కీర్తిప్రతిష్ఠలను కాజేస్తున్నారు. భారతదేశంలో నేడు 'దేశ' మున్నపుడున్నట్టి సిద్ధంగా వున్న అఖిలభారతకాంగ్రెస్ మహాసంస్థ యొక్క కార్యనిర్వాహక సభ్యులూ కాంగ్రెసుయొక్క సంపూర్ణచరిత్రమును వ్రాయించ దాని కుద్దేశించి దేశమంతటా యందుకు సమర్థు లెవరా యని సింహావలోకనం చెయ్యగా ఆంధ్రనాయకశ్రేష్ఠుల పట్టాభి వారి దృష్టిపథంలో బడ్డారు. అతని ప్రసిద్ధి కాంగ్రెసుసంఘమువారు గుర్తించి యీమహాకార్యభారాన్ని ఆయన నెత్తిమీద పెట్టారు. వారిపని మన్నారు. ప్రారంభించారు.

పట్టాభిగారు గ్రంథకర్తయనిపించుకొన్న దిదే మొదటి పర్యాయం కాదు. ఇదివరకే కొన్నిగ్రంథాలను వ్రాసి యున్నారు. అందులో ... ప్రధాన మైనది. ప్రాంతీయపరిపాలనావిధానాలు' తెలుగువారి ... కాంగ్రెసుమహాసంస్థ జనన మైనటు 1885 మొదలు 1935 వరకు (అనగా గ్రంథ

రచనాకాలంవరకు) సుమారు 50 యేండ్లనుండి ఆ మహాసంస్థ అంచెలుగ శక్తి పొందుతూ వచ్చిన పరిణామస్వరూపాలను, మనదేశంలో ప్రతియేటా ఒక్కొక్కమారు ఒక్కొక్కచోట జరుగుతూ వచ్చిన దేశీయమహాజనసభలకు అధ్యక్షత్వాన్ని స్వీకరించిన మహానాయకులను, వారి రాజకీయాభిప్రాయాలను, ఉపన్యాసాలను, ఆ మహాసభలందు సర్వజనసమ్మతంగా ఆమోదింపబడుతూ వచ్చిన తీర్మానాలను, వాటిఫలితాలను తన్మూలకంగా దేశంలోను, ప్రభుత్వంలోను, ప్రజాబాహుళ్యంలోను కలుగుతూ వచ్చిన మార్పులను ఆమహాసభలలో ప్రాల్గొంటూ చేదోడు వాదోడుగా ఉండే తదితర కాంగ్రెసునాయకులను స్వవిషయములలో ముఖ్యమైన వాటిమీద తనయభిప్రాయాలను, వ్యక్తీకరిస్తూ అతురాస్యమైన ప్రతివాదను చదువుకోదగినంత సులభశైలిలోను, రాజకీయవిజ్ఞానులు హర్షించదగినంతటి ప్రౌఢ్యమైనశైలిలోను. వేయేల? కాంగ్రెసు సంస్థంతటి ప్రతిమానం చూపే సర్వజనసామాన్యం తలలూపగలిగేంతటి సరళశైలిలోను యీ ఉద్గ్రంథాన్ని తనశక్తి సామర్థ్యాలను, సునిశితబుద్ధిని, అప్రతిమానమేధావిత్వమును ప్రయోగించి రచించారు.

ఆగ్రంథాన్ని చేతబట్టి యేదేనా ఒకఘట్టం చదవడం మొదలెట్టామా పదేపదే చదవబుద్ధిపుడుతుంది. అటువంటివెన్నో రసవత్తరఘట్టాలున్నాయి. కొన్నిచోట్ల చదువుతూంటే పట్టాభి గారి విన్నవిషయ వివరణసామర్థ్యానికి దంగై పోతాము.

ఆయన రచనాచాతురత్వము, సుసూత్రిభావసంపూర్ణంబైన ప్రతి
భాప్రతిభవిస్తూ మేధావిశాలత్వము కండ్లకు గోచరిస్తూ 'అమ్మ
పట్టాభి' అనిపిస్తుంది. ఒకప్పుడీసర్వజగత్తుకు ఆదర్శప్రాయమైనట్టి
గన్న ప్రాచ్యసామ్రాజ్యవైభవముతోను, ఆచార్యకస్థానముగ
గన్న నాగరికతాసిద్ధ సుజ్ఞానసంపత్తితోను, అన్యదేశప్రజా
యుతిస్సాధ్యములుకాని చతురకార్మికపరిశ్రమలతోను, ప్రబలమై
సప్తద్వీపపర్యంత విశ్రాంతమైన భూరివాణిజ్యసంభూతితోను,
ఏసునకు ముందు ఆరువేలేండ్లక్రిందటనే నాగరికతాగ్రగణ్యా
తకు ప్రధానస్థానముగ నెంచబడుచు సకలకళలకు నిఖిలవిజ్ఞాన
సంపత్తికి గురుపీఠమలంకరించిన యొకమహాజాతి కాలవశమున
నిర్వీర్యమై అపగతస్వాతంత్ర్యమై పరాధీనమై పరమబానిసమై
తిరిగి తన పూర్వపున్నత్యమును పొందుటకు పడెడి ఆవేద
నయు చేసెడి ప్రయత్నములు, అనుభవించు నాపదలు
క్రమానుగతముగా నీపవిత్రగ్రంథమునందు వివరింపబడుట
దేశీయ జాతీయ రాజకీయ వాఙ్మయమునందే గాక ప్రపంచ
రాజకీయసాహిత్యమునందుకూడ ఈహైందవజాతీయమహాసభా
The History of the Indian National Congress
చారిత్ర మగ్రస్థాన మలంకరింపగలదనుటలో నావంతయు
సందియము లేదు.

ఇతరభాషానువాదము. ఈగ్రంథము పలువిధములైన ఇతర
భాషలలో పరివర్తనమందుటయు, కాంగ్రెసుమహాసభయొక్క

అర్థశతాబ్దోత్సవసమావేశమును బహిర్గతమగుటయు స్త్రీజాతి యొక్కయు, చరిత్ర భావికాలపు దేశసౌభాగ్యప్రవృద్ధిని వెల్లడియగుచున్నది.

౩

అ శా శి హా గే.

'ఒకచో నేలను బవ్వళించు నొకచో
నొప్పారు పూసజ్జపై
నొకచో శాకము లారగించు నొకచో
నుత్కృష్టశాల్యోదనం
బొకచో బొంత ధరించు నొక్కొకతఱిన్
యోగ్యాంబర శ్రేణి లె
క్కను రానీయడు కార్యసాధకుండు దుః
ఖంబున్ సుఖంబు న్మదిన్'

భరతఖండంలో ప్రాచీనకాలంనుంచీ నేటివరకు యుగాలాన్ని పరిశోధించి చూచినా శ్రేయపూర్వప్రతిభాశాలులైన మహాకవులు, విద్వాంసులు, గాయకులు, వర్తకులు, సమ్మోహనవిద్యాప్రవీణులు, మతకర్తలు లెక్కకు మిక్కిలిగానున్నట్లు కన్పట్టును. అయితే యీ సేగిలన్నిటిలోను ఎక్కడో కొందఱు మాత్రమే స్త్రీలు [illegible] గానున్న భావపరిస్థితులను

తమదివ్యవాణిద్వారా ఉపన్యసించిన కాలంలో దేశమంతటా విరివిగా [illegible] నిరూపణ అవుతుంది.

ఏ ఉపన్యాసమైనాగాని దేశంలో అవిచ్ఛిన్నంగా ప్రచారం సాగాలంటే యొక్క ఆ ప్రబోధాన్ని నుంచి ఇతరసాధనముల ద్వారా ప్రచారం చేయవలసియున్నది. ఏకంటె ప్రత్యక్షంగా నిలబడి చేసే ప్రచారం యొక్క ప్రభావం శాశ్వతంగా నుంచి తీరుతుందన్న విషయాన్ని ఏమాత్రం సందేహించవలసిన అవసరం నాకు కానరావటం లేదు. ప్రచారవిజృంభణానికి సాధనాంతరాలు లేకపోలేదు. పదులూ వందలూ వేలూ వున్నాయి. వాటిల్లోను ప్రధానస్థానాలను ఇంచుమించుగా ఆక్రమించేసే వున్నాయి. విదేశీయులు ఏలుబడి వచ్చిన కొన్నాళ్ళనుంచీ ఆసాధనాలు యింకా యింకా కొత్తకొత్తవి బయలుదేరుతున్నాయి. ఈసాధనాలన్నిటిని తలదన్నినది వక్తృత్వం అంటే ప్రచారకుడు ప్రేక్షకుల కభిముఖంగా నిలిచి తన హృదయభావాలను నిష్కల్మషంగా వెల్లడించడమన్నమాట. తక్కినసాధనాలన్నీ పరోక్షమందుండేవి కాబట్టి యీ నిష్కల్మషత్వాన్ని వెల్లడించలేవు. అందుచేతనే వక్తృత్వం (ఉపన్యాసం) ద్వారా చేసినప్రచారం చిరస్థాయి కాగలుగుతుంది.''

మన దేశంలో లోగడ [illegible] లెక్కలేనంతమంది, మహావక్తలెందరో ఉన్నారు. వారిలో కొందరు పరాయిదేశాని[illegible],

ఉన్నచోట నోరువిప్పలేరు. కొంతమందియున్న బడాబడా వాగేస్తారు. కొంతమంది కాకితంమీద కలం పెడితే కలియుగ వైకుంఠం కనపడేలా వ్రాస్తారు. సభల్లో కెడితే కాళ్ళు చేతులు స్వాధీనంతప్పి ఎడదడ లాడుతారు. ఇది సాధారణంగా మనకళ్ళయెదుట రోజూ కనిపించేదే. ఐశ్వర్యము కూడితే వాచాలత్వం పూజ్యంకావడం, వాచాలుడైతే లేఖరి కాలేకపోవడం సహజంగా లోకమంతటా వుంది. ఈ రెండూ పట్టుబడడానికి పూర్వజన్మసుకృతం ఉండవలసిందే. అల్లాంటిపూజనీయులు మనలో వేళ్ళమీద లెక్కపెట్టదగినవారుగా ఉంటారు. అయితే భారతీయులై ప్రత్యేకంగా ఆంధ్రులైనవారిలోగూడా తమ దేశంలోను విదేశాలలోనుకూడా తమగంభీరవచఃప్రవాహధోరణిని చవిచూపించి దిగంతవిశ్రాంతయశోవిశాలురయిన వారిలో వివేకానందస్వామి, రామకృష్ణపరమహంస, రాజారామమోహనరాయ్, బాలగంగాధరతిలక్ మొదలైన పెక్కుగురు మహావక్తలున్నారు. అయితే వారంతా మతప్రచారకులే.

రాజకీయోద్యమప్రచారానికి ప్రధానాంగము ఉపన్యాసమని పదేపదే చెప్పనక్కరలేదు. వేలాదిజనులలో నున్నత స్థానమున నిలబడి గంటలతరబడి మాట్లాడడమనేది గొప్పప్రజ్ఞయే. ఆంధ్రులలో అట్టిప్రజ్ఞావంతులలో నం. ఆర్. వెంకటరత్నం నాయుడుగారొకరని తెలుగుసోదరులంతా యెఱుంగుదురు. కొంతకాలము వారికి శిష్యపరమాణువుగ నున్న పట్టాభి

కున్నాడు. గురుమహారాజ ప్రోత్సాహఫలితంవల్ల రాజాగారికి వక్తృత్వంలో మంచి ఉపజ్ఞ కలిగింది. దాన్ని ఫలవంతంగా చెయ్యడానికి యనుభవంకూడా అత్యవసరమే. స్వభావంగా ఈవిషయంలో కేవలం వాగ్మీశులు అనాలి.

ఆయన ఉపన్యాసం అర్థరహితంగానూ, ఉద్రేకపూరితమైన శబ్దాడంబరసహితంగానూ ఎప్పుడూ వుండదు. చెప్పదలచుకున్న ప్రతివిషయాన్ని సహేతుకముగను, సప్రమాణముగను, ఆకర్షణీయంగాను బలపరచి శ్రోతలనానందసాగరంలోను; ఆశ్చర్యతరంగాల్లోను ముంచివేసి ఊగించే ప్రజ్ఞవుంది. పైగా ప్రతిమాటా మధుకణాలను విరజిమ్మేటట్టుగాను, అమృతం తొణికిసలాడేటట్టుగాను ఉంటుంది. ఒకప్పుడు భావోద్రిక్తాన్ని మహాకవ్యాదుల ఉత్సాహాన్ని కలిగిస్తుంది. నవరసభరితమై సభారంజకమైన ఆయన ఉపన్యాసానికి ముగ్ధులు కానివారుండరు.

పట్టాభి మాతృభాషలోను, హూణభాషలోను, ఉర్దూ మొదలయిన దేశీయభాషల్లోను నిరంతరము ఎడతెగని పరిశ్రమవలన సునిశిత పాండిత్యం సంపాదించుకొన్నారు. ఆయన ఏభాషలో ఉపన్యసిస్తున్నా ఇతరభాషాపదముల కలగలపు వుండదు. నిర్దుష్టమై సరళమై సుధామాధురీలహరిని బోలి నడుస్తుంది. పైగా ఆయన ఉపన్యాసంలో మాట్లాడేభాషకు అను

గుణమైన భాషాసాంప్రదాయానుసిద్ధములైన పదాలు, సామెతలు, జాతీయములు, చాటువులు సర్వతోప్రదేశాన్నుండి కొండదిగువ సెలయేటిలోనికి చమత్కారంగా నీరు దొర్లినట్లు దొర్లుతాయి. ఎన్నిగంటలు మాటలాడనివ్వండి మనసు ప్రసన్నత్వమూ అల వాటుగా వాడేవి మనభాషలో ఎనుసుకుపోయిన ఇంగ్లీషు మొదలయిన అన్యభాషాపదజాలములో నొకటైనా జారడ మంటూ వుండదు. ఇల్లామాటలాడే శక్తివంతులు అరుదుగా వుం టారు. లోగడ చాలాకాలం మదరాసు జస్టిస్ మంత్రివర్గాని కగ్రస్థానాధిపతియై ఆంధ్రసారస్వతాభిమానియై సంస్కృత భాషాత్రయీవేత్తయై రాజకీయవేత్తయనిపించుకొని ముఖ్య మంత్రిపదవికి తిలోదకాలిచ్చి దివికేగిన శ్రీ పానుగల్లు రాజా వారి కుండేదిట. తర్వాత ఆంధ్రరత్నమన్న పదునకు సార్థకత స్థిరీకరించుచున్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారుకు "డా" ఉప న్యాసవేదిక నెక్కి దిగేవరకూ ఐక్యకంఠంగానో ప్రసిద్ధాంధ్ర భాషాసాంప్రదాయప్రదర్శనమా యేమిటి యనుకొనునట్లు మహాసభపై సమ్మోహనాస్త్రం విడిచినట్లు భాషపరంపరలను గుప్పేవాడు.

బొంబాయి నగరంలో ఒకప్పుడు సమావేశమైన దేశీయ మహాజనసభలో పట్టాభి ఒకతీర్మానంమీద వందలాది మౌల్వీలు, ఉర్దూపండితులు వుండగా ఉర్దూభాషలో అనర్గళ ధారలో ప్రసంగించడ మారంభించారు. ఆతీర్మానంమీద

ఇంకా యింతేనుంగాని ఎన్నో పవాదాలు చెయ్యడానికి జేబు లోని కత్తెరను బయటికి తీసి పదును పెట్టుకొని సిద్ధంగావున్న యోధులవలె సంసిద్ధులై యున్నారు. పట్టాభిగారి ఉద్యోగాపాంక్షి త్యాగమూర్తిభ కాంగ్రెసులో వున్న పహల్వానులు, ఉద్యోగాపండితులు నిశ్చేష్టులై పోయారు.

పట్టాభిగారికున్న వాగ్ధాటి ప్రతివాదశక్తి యప్రతిహతము. ఒకసారి వారియన ఎదుటివారి వాదను ఖండఖండాలుగాచేస్తూ, తన వాదనను బలపరచుకొని స్థిరీకరించుకోడానికి పన్నేయుక్తులను హేతువాదమును తర్కవాదకౌశల్యమును వేయిగళ్ళతో లక్షచెవులతో వింటూన్న ఆసభలోనే యున్న ప్రసిద్ధపురుషుడు ప్రకాశం నన్న తన స్నేహితునితో "ఆహా! ఏమి యద్భుతవాదశక్తి. ఆయనమనకి కొంచెం వైపులా పదును పెట్టి నూరాలో నైపుణ శిలాకర్కశముల్లైన కఠినసంతాలు పగిలిపోయేట్టుగాబోలు ఈయన ఉత్కృష్టరయ్యాడు కాని లాయరే ఐవుంటే హైకోర్టులో ప్రాక్టీసంతా యీయనే గుత్తగొనేవాడు. అన్నారట. ఆ స్నేహితుడు ఆ మాటలు విని అందుకు సందేహమా అన్నారట. పట్టాభివాదనాబలము ప్రతివాదుల కప్రతిహతము, అనివార్యము. ప్రపంచంలో ఎవరికీ తట్టని ఊహాలు మనకు తట్టడం వల్ల వాళ్ళు నిరుత్తరులై ఆశ్చర్యపడి నిలబడిపోయి ఆశ్చర్యపోతూ నిల్చుండవలసిందే.

ఒక సంవత్సరం పాట్నాలో అఖిలభారత కాంగ్రెసు సంఘసభ జరిగింది. దానికి రావలసినవాళ్లంతా వచ్చారు. ఎంతో తతంగం జరుగవలసివుంది ఆసభలో. ఏదో ముఖ్యాంశంమీద మనపట్టాభికీ జవాహరుని జనకుడును, న్యాయవాదవృత్తిని విసర్జించేవరకు యూరపుఖండంలో న్యాయవాదిగావుంటే యిచటి న్యాయస్థానాలను తనవాగ్వైభవంచే ఉఱ్ఱూతలూగించిన స్వర్గీయమోతీలాల్ నెహ్రూకును వాదప్రతివాదనలు చాల రేగినవట. ఆప్రతిద్వంద్వు లిద్దరు గంటలకొలది యొకరినిమించి యొకరు చూపుతూ వచ్చిన వాదనాపటిమ, వాక్కౌశలను, యుక్తిప్రయుక్తులు, ఎత్తుపొడుపులు, విద్వన్మణులకు పరిష్కృతిచిహ్నములైన ఖండింపులు, [illegible] సభ్యుల నందరిని చకితులుగాను, విభ్రాంతులుగాను చేయుటేకాకుండా పట్టాభిలోగల యనన్యదుర్లభమైన ప్రతిభావిశేషమునంతయు ముఖముల ప్రకాశించి సభామండపం యావత్తూ జ్యోతిర్మయం అయిందట.

౭

పత్రికా ప్రచారము.

'నీతిప్రౌఢవిహారులైన నిపుణుల్
నిందింపనీ మెచ్చనీ

ఖ్యాతిం గాంచిన సంపదల్ నిలువనీ
గాఢంబుగా సాగనీ
ప్రాణాంతం బిప్పుడు పొందనీ నియతినై
గానీ యుగాంతంబునన్
నీతిజ్ఞా న్యాయ్యపథంబు దప్పరుగదా
నిత్యంబు ధీరోత్తముల్."

ఏ దేశంలోగాని యే నూతనోద్యమానికైనా ప్రచారం చెయ్యాలంటే దానికి ప్రధానాధారాలు రెండుమాత్రమే. ఒకటి వక్తృత్వం. రెండవది వార్తాపత్రిక. అది నాగరికత వ్యాపింపచేయడానికున్నూ సాధనంగా ఉంటాయి. పత్రిక నడపడం అనే వ్యవహారదక్షత కొంతో నేర్పుండాలి. వివిధ ప్రాంతము లందలి సమాచారాలను స్వీకరించడం, లోకజ్ఞానాన్ని పెంపొందించే వ్యాసాలనే వేసుకోవడం, ఇంకా ఎన్నో కష్టా లుంటాయి. మన దేశంలో మహోన్నతస్థానాన్నాక్రమించిన పత్రికలు చాలా తక్కువ. కొన్ని పుబ్బలోపుట్టి మఘలో మాడిపోతాయి కొన్నింటి కేండ్లలోనే నశించిపోతుంది. దీనికి కారణాలెన్నో వున్నా అసలు కారణం సంపాదకుని అసమర్థత.

సాధారణంగా మానవప్రపంచంలో మాటలాడగల వారు కలమాడించలేరు — కలమాడించేవారికి నోరు పెగలదు. మన శాస్త్రిగారు రెండింటిల్లోనూ ప్రముఖతను పొందినవాడే.

నోరు విప్పితే గంటలాదిగ గణగణమోగుతుంది. ఇలాంటి వీరు పత్రికా కలకల్లాడవలసిందే. ఈయనకు కూడా వార్తాపత్రిక నడపాలనే ఉత్సాహం కలిగింది. వెంటనే లేచి; లేచిందే పరుగు అన్నట్లు లేవదీసారు. మరునాటికి పేరేమి పెట్టడమూ అని ఆలోచించి దినవాణి, తరవాణి, కొరడా, చిరడా ఇలాంటి పేర్లు పనికిరావు. పేర్లో కూడా జవసత్వాలు ఉండాలి అని తమ పత్రికకు "జన్మభూమి" అని నామకరణం చేసారు. చూశారా పేరెంత పటుబంధిగా వుందో—

అయితే మొదట్లో మాతృభాషలో నడుపుదామా? రాజకీయ భాషలో నడుపుదామా అని యోచించి యోచించి చివరకు ఆంగ్లభాషలోనే నడపడానికి నిశ్చయించారు. అప్పటి దేశకాలపరిస్థితులనుబట్టి ఆంగ్లపత్రిక అవసరమైంది కూడా. కాని వ్యాఖ్యానాలుకూడా తెలుగులో లేవు. అదంతా చెప్పి మిమ్మల్ని విసిగించడ ఇష్టంలేదు. జన్మభూమికి మనభాషలో సరియైన అర్థం పుట్టినచోటు అని. సరియైన ఇంగ్లీషు మాట Birth Place

పట్టాభిగారి జన్మభూమిలోని వ్యాఖ్యలను, సంపాదకీయ వ్యాఖ్యలను చదువుతూవున్నప్పుడు అందలి సునిశితవిమర్శనా చాతుర్యము, వివిధవిషయికవిచారపరిజ్ఞానము సూటిగాచేసే వాడిమాటలు, ఇతరులను, నవ్వుకొనక పాయసపత్రికబుద్ధి

కాధిపతి సంపాదకున్నైన ఆయనప్రతిభ ప్రతిఫలించేది. ఆయన అసలే నిరాడంబరమూర్తియైన మనిషి. అందులోను ప్రజాబాహుభ్యాసిక సర్వాంగసుందరంగాను, విజ్ఞానవిహితంగాను, జాతీయోద్యమాంకురాలు వెల్లివిరిసేలాగాను ప్రచురించే తన పత్రికలో అలాంటి అసభ్యాలకి తావుండనిస్తాడా?

జన్మభూమిపత్రిక పట్టాభిగారి జన్మభూమిలో నడిచింది. యనతికాలమేయైనా ఆపత్రిక తన యశోవల్లికను భారతదేశమంతా అల్లుకోవడమే కాకుండా విదేశాలకు పయనించి అక్కడివిజ్ఞానవేత్తలను, గొప్పగొప్ప పత్రికాధిపతులను, పత్రికాపాఠకులను, భారతీయప్రతిభావైశద్యంతోను, ఆవేశపూరితగంభీరవచోమాధుర్యంతోను, సుప్రతిష్ఠితహైందవభావపరంపరలతోను దిగ్భ్రమ నొందజేసినది.

ఆంధ్రవిజ్ఞానవేత్త, వైద్యవిద్యావేత్త, జాతీయవిజ్ఞానజీవననిర్మాత యైన పట్టాభి పత్రికాసంపాదకత్వమును త్యజింపకుండా బొంబాయి, కలకత్తా, అలహాబాద్, లక్నోలవంటి యేమహానగరంలోనైనా ఆంగ్లదినపత్రికకుగాని, ఆంగ్లవారపత్రికకుగాని సంపాదకుడుగా వుండివుంటే ప్రపంచమందలి సుప్రసిద్ధపత్రికాధిపతులను లెక్కవేసేటప్పుడు ఒకటోవాడుగానో, రెండువాడుగానో వచ్చియుండేవారు. అంతేగాకుండా హిందూదేశపత్రికాసంపాదకమండలికి నాయకమణిగా విరాజిల్లుచుండెడివారు. కాని యీమేధావి దేశంలోని అన్న

విధములైన ఉద్యమాల్లోను తీవ్రప్రచారం చేయవలసి వచ్చినందున నారోగ్యతను పొందలేకపోయినారు.

పట్టాభిగారికి ప్రజ్ఞ ఒకదాంట్లోవుండి ఒకదాంట్లో లేక పోలేదు. సనాతనవిషయాన్నిగాని, నిమిషాలమీద తప్పితే గంటలమీద అవగాహన చేసుకునే బుద్ధికుశలత్వంవుంది. ఇన్ని లోకవృత్తాల్లో తలదూర్చి పనిచేసే అపర్ణాభుగంధధుని వ్యవహారదక్షుడనికూడా అనితీరాలి. ఏనాటి సన్నివేశం అయిన చేతిలోపెట్టినా అరటిపండువలిచేటంత సునాయాసంగా వేసి పారేసేవారు. అసలాయనకు క్రొత్తేమిటి? అన్ని వ్యవహారాల విలే. వ్యవహారసంబంధమైన కోర్టువ్యాజ్యాలలో అంటుపడిన చిక్కులు. వ్యాపారసంబంధమైన వ్యవహారాలను, వందలు వేలు చిక్కులు విప్పదీసి పరిష్కరించడంలో గొప్పనేర్పు సంపాదించారు. అప్పు ఆస్తులలెక్కలను ఎంతగడవగొయ్యగావున్నా నిమిషాలమీద అణాపైసలతోకూడా చిక్కులు విప్పదీసేవారు.

బ్రిటిషుప్రభుత్వంలో కొన్ని ఏండ్లనుంచీ వేలాదిజీతాలను పుచ్చుకుంటూ పెద్దపెద్దడిగ్రీలు, బిరుదులూ తగిలించుకొని ప్రత్యేకప్రభుత్వశాఖలలో ప్రధానోద్యోగులుగా పనిచేసే వందలాదినాయకమ్మలు మాసాలకొద్దీ మాసాలు లెక్కలు కట్టికట్టి గుంజుకొని యహోరాత్రాలు క్రిందా మీదా పడి తుదకి తప్పులు తడకలే తయారుచేసి ప్రభుత్వంవల్ల చివాట్లు

తీరంటూ బోనసులూ ఇస్తే గనక గనక పెట్టుబడిదారుల ఉదారతనానికి చేతు లొంగనవసరం [illegible] స్వతంత్రంగాను సూక్ష్మబుద్ధి [illegible] రేపిమో, శాంతంగా ఉంటూ [illegible] ఆర్థికసంపత్తిని బలపరిచే యత్నించినయెడల [illegible] తృణప్రాయంగా త్రుటికాలంలో అనాయాసంగా [illegible] పరిష్కరించ ప్రజ్ఞత కలవారు. ఆర్థికశాస్త్ర నియమములను పాశ్చాత్య దేశాలు [illegible] నేను 'ఆర్థికశాస్త్రం లో గొప్ప' యని తాను చెప్పుకుంటూ ఇతరుల మెప్పులనందుకుంటూ వచ్చినవారితో సమానులుగా తూగుతారు, అట్టి జ్ఞానం [illegible] ప్రజ్ఞానదీపిక ఆయనలో వుంది.

ఆలోకన వ్యవహారదక్షు డెప్పుడూ సంకుచిత భావాలకీ, చిన్న చిన్న సంస్థలను స్థాపించడానికీ యత్నించలేదు. ఏది మొదలుపెట్టినా వందలాది వేలు బ్రతకడాని కాధారంగా వుండేది. విరివిగా లాభాలు వచ్చేది పెద్దమొత్తంగా ఆరంభించేవారు. ఆరంభించినదగ్గరనుంచీ అడుగడుక్కూ అంచనాలు వేస్తూ వెంటవెంటనే వాటిని [illegible] కార్యం సాధించి, కార్యశూరుడనిపించుకున్నారు.

ప్రతిరాష్ట్రంలోను జీవితభీమా కంపెనీలు విశేషంగా బయలుదేరి విరివిగా లాభాలు తీస్తూ దినదినాభివృద్ధిగా సర్వతోముఖంగా విజృంభించి బాగుపడటం చూశాడు. ఆంధ్రరాష్ట్రానికి కూడా ప్రత్యేకంగా ఆంధ్రులకొక భీమాకంపెనీ

వుండితీరవలసిందేనని యోచించి తనవ్యవహారదక్షతను, పలుకుబడిని, ధైర్యాన్ని ఊతగా జేసుకొని ఆంధ్రాయిన్సూర్యెన్సుకంపెనీ స్థాపించారు. అదియీనాడు హిందూదేశంలో ఇంచుమించుగా అంతా శాఖోపశాఖలుగా విస్తరిల్లి క్షేమాభివృద్ధి నందుతోన్నది. మహానగరాలన్నిటిలోకూడా యీకంపెనీకి బ్రాంచీలు స్థాపించారు. కాని కొన్ని కారణాంతరాలచే తానాకంపెనీతో సంబంధం వదలుకున్నారు.

అంతటితో ఆగాడా! హిందూస్థాన్ ఇన్సూర్యెన్సు అనే సంస్థను స్థాపించారు. ఈనాడు దేశంలో నాల్గువేపులను ప్రాకి గొప్ప వ్యాపారం నడిపిస్తూన్న భారతలక్ష్మీబ్యాంకు, ఆంధ్రబ్యాంకులను స్థాపించారు అవి యిప్పుడు అమోఘంగా పని చేస్తున్నాయి. ఈసంస్థలను స్థాపించడంలో ఆయనచూపిన యోపిక, ధైర్యము, పరోపకారపారీణత మెచ్చుకోతగ్గదే. ఆ పిమ్మట కొంతమంది మిత్రులతో కలిసి హిందూస్థాన్‌షిప్పింగ్ కంపెనీ స్థాపించారు. ఆలిండియా స్పిన్నర్సు అసోసియేషన్ ఆంధ్రశాఖ స్థాపించి జనులందరకు చౌకధరలకు వస్త్రములందే యేర్పాటు చేశారు.

ఇవన్నీ యతని కార్యనిర్మాణదక్షతకు గీటురాళ్ళు. పట్టాభి దురదృష్టవశమున నీదౌర్భాగ్యబానిసదేశంలో పుట్టకుండా స్వాతంత్ర్య మనుభవించే యేదేశంలో పుట్టినా ఆతను

వంశానుక్రమాగతియులతనికి శాస్త్రవేత్తగనో, ఫలార్థప్రచ్ఛకరుగనో, వ్యక్తి ప్రాశస్త్యయుత్ సృష్టిగానో యుండియుండేవాడు. మానవుని భావ స్వాతంత్ర్యం పరిరక్షించడం కేవల దేవతలకేగాని మానవ పరిశ్రమలకు సాధ్యంకాదు.

౮

కాంగ్రెసు సేవ

"పరిపాలనాదోషపరిచ్ఛేదన మొన
ర్పంగ గాంధిమాట ఫిరంగిగుండు
దంభాంధ్రిక తాదాయ రంకులు వధియింప
బడె గాంధిమాట తుపాకిరవ్వ
స్వాంతన నిర్బంధనాదర్శనములంగోయ
రహి గాంధిమాట వజ్రింపుతునక
భారతీయాశాఖ్య వనవృతములం గొట్టు
టకు గాంధిమాట గొడ్డంటిదెబ్బ
దేశవిప్లవ శాసనాబ్ధితరణ
కరణి తరణియె గాంధివాక్సరణి ధరణి
కలుములకు కోట సౌఖ్యమ్ము కలుగుబాట
అభయములకోట గాంధిమహాత్ము మాట."

మొదటినుంచి యుక్తిలో అగ్రపురుషుడై యువనాయకులలో నడచిన పట్టాభిభావమూర్తి ఎంతోకనవంత క్రియాశీలవ్యక్తి. ఆతడెంతో చంచలజాతీయవాది. ఆదినుంచి కాంగ్రెసుసభ్యత్వమును స్వీకరించినాడు. మన దేశమందు దాదాపు రాష్ట్రింబులలో ప్రతియేటా జరుగుతూ వచ్చిన దేశీయమహాసభలను, కాంగ్రెసుసంఘసభలకు, కార్యనిర్వాహకవర్గసభలకు హాజరయ్యేవాడు. అక్కడే చేతులు నలుపుకుంటూ కూర్చోకుండా తానున్నా సభాకార్యక్రమాల్లో భాగంపంచుకునేవాడు. అంతేకాదు. ఎక్కడక్కడనా ప్రధానపాత్రనే ధరించేవాడు అవసరమునుపెంబడిని క్లిష్టపరిస్థితుల్లో తగినసలహాల నిచ్చేవాడు. ఆకారణంచే అనతికాలంలో మహామేధావంతుడనీ, దేశ సేవ కాగ్రగణ్యుడని రాజకార్యధురంధరుడని పేరుపొందాడు.

పట్టాభి ముఖ్యంగా నాసభలకు హాజరైనప్పుడు నాంధ్రరాష్ట్రవిషయకములైన సమస్యలమీద దీక్షగా కృషిచేశాడు. నేనాంధ్రాభిమానిని అని నిరూపించాడు. కాంగ్రెసు సేవకు ప్రధానాంగములైనవి నిర్మాణకార్యక్రమము, అసహాయోద్యమము నని విశ్వసించి వాని నిర్వహణమునకు యథాశక్తిగా పాటుపడ్డాడు. మహాత్ముని రసనాగ్రమునుండి వచ్చు నిగమములను సుగమములుగా విప్పి చెప్పగల భాష్యకారుడని, ఆతని ప్రవచనములకు రచనలకు వ్యాఖ్యాత అనీ మెప్పుపొందాడు.

బొంబాయిలో కాంగ్రెసు చీలికలై నామమాత్రము, కుడి పక్షమునకు చేరినవారు నామమాత్రమువారు కాంగ్రెస్సు వారలను శాసనసభా ప్రవేశ మనవశ్యకర్తవ్యమని ఆందోళన మున లేవలేరే కుమిలిపోవుచున్నవారు కుండపోతున్నారు. ఆపరిస్థితుల్లో పట్టాభి కుమిలిపోయి ప్రాంతీయ శాసనసభలలో మంత్రులకు రాజ్యాంగవిషయక సంపూర్ణాధికారము, శాసనసభామోదితములైన చట్టములను గవర్నర్లు రద్దుపరచే యధికారంరద్దయి యవి యమలుజరిగే అధికారము లభించువరకు శాసనసభాప్రవేశ ప్రయత్నము వ్యర్థమని నిరుపయోగమని గుండెకొట్టుకొని నాటింది సద్దువద్దని ఢంకా బజాయించి చెప్పాను.

నాటిదిప్పుడున్న చోటే చెడ్డావుంటుందికదండీ! అప్పు డెందరో కనుమంత్రులుగా! చూడండీ గాంధీమహాత్మునికి మిత్రకోటిలోని వారంతా ప్రధానంగా ముందు బెనుకూంటే మహాత్మునికిబంధు వర్గంలోనివారు గూడ ప్రధానీదార్లు అయిన రాజాజీప్రభృతులు పైశాసనసభా ప్రవేశ సమస్య రావడంతోటే చాటుచాటున, చంకలెగరేసి పదవీవ్యామోహ పాశబద్ధు లవడంచేతో; రాజ్యాంగము ఘంటాపథంగా నడుస్తుంది. ఫరవాలేదన్న భ్రాంతి పడో యెన్నికలు రావడంతోటే దీక్షతో అహోరాత్రాలు ప్రచారంచేసి తామునుకుండే అభ్యర్థులుగా నిలబడి జయమంది శాసనసభ్యులై అంతఃపురం మంత్రులై యేం బావుకున్నారో, యెన్నికలకముందు, అవస్థలు పడ్డారో కళ్ళారాచూచాంగా!

అటువిమ్మట వారంతట వారే మాంటిసుదస్యులొన్దు మొంటీగ్రి అని బయటపడ్డాక పట్టాభిగారి యభిప్రాయము సరియైనదే యని పెద్దలు గ్రహింపలేదా! పట్టాభి స్నేహితులు కొందరు నున్నా కూడా శాసనసభకభ్యర్థిగా నిలబడమనిబోధించి నాగ్నాచిన ప్లీడు తిన్నారట పట్టాభిచేత నిజమనేమో?

నిర్మాణకార్యక్రమంలో నిర్మలవిశ్వాసం కలిగియున్న పట్టాభి అఖిలభారతచరకాసంఘుసభ్యుడుగను, ఆంధ్రరాష్ట్ర చరకాధ్యక్షుడుగను ఉండి ఖద్దరు ఉత్పత్తికి, గ్రామపరిశ్రమల ప్రోత్సాహానికి తీవ్రమైన కృషిచేశారు. అస్పృశ్యతానివారణ మంటే పట్టాభి కభిమానం మెండు. ఇది కాంగ్రెసుప్రణాళికలో చేరకుండానే విద్యార్థిదశలో గురుపాదులు సర్ ఉదీ వెంకట రత్నంనాయుడుగారి ఉపదేశప్రోత్సాహములవల్ల హరిజనసేవ నారంభించాడు. ఆ రోజుల్లో బందరువంటిపట్టంలో బ్రాహ్మణ గృహస్థుడైన పట్టాభి హరిజనులను తనయింటిసేవకులుగా నియ మించి అస్పృశ్యతానివారణ కాదర్శకుడైనాడు.

౯

గాఢ ప్రతి బోధము.

"విద్యాభోజులు రాజరాజులు కవుల్
వీరనృతుల్ కృష్ణరా .

ఆ ప్రిన్సిపాల్ స్వప్నంగా జన్మనొందిన పని
తాత్రింధ్రింజ మోహాంఘమై
ఆంధ్రవిశ్వవిద్యాలయంబుగను రా-
జమహేంద్రిని నిర్మింప
విద్యార్థిపరిషత్ యత్నించగసి యు
ద్యమించింది, పాటలో "దేనికే?"

అహా! మా ఆంధ్రుల స్థానముంది సుపుత్రులం. గన్న యాంధ్ర మాత సౌందర్యాలను గన్నెరిసించున్నది. ఎందులకో యననేల? లోకకాంత లందరు స్వాతంత్ర్య భూషణాంబరధారిణులై ప్రత్యేక రాష్ట్ర వైభవానువిలసితలై కళ్ళు ఫెళ్ళు మనుచుండ మనతల్లి కిది తలవంపుగాదా? ఆంధ్రపుత్రులు నిర్వీర్యులా? తోడి వారలను ఏవిషయంబునను దీటులేకాని దీనులు కారుగదా? తమమాతృమూర్తి దీనత సహింపలేరా?

పట్టాభి నిలువునా ఆంధ్రుడే. ఆరూపములో ఆవేషములో, అభిభాషణములో, అభిప్రాయాలలో, అభిమానంలో, అవీ ఇవీ అననేల అన్నిటిలోను ఆంధ్రత్వంతొలుకాడుతూ వుంటుంది. ఎన్ని దేశాలో మనతో సమానప్రతిపత్తి లేనివి ప్రత్యేక రాష్ట్రాలు సంపాదించుకున్నాయి. అయితే దేశాన్నంతనీ భాషాప్రయుక్త రాష్ట్రపద్ధతిని విభజన చెయ్యండే ఆయా రాష్ట్రములు ఆర్థికంగాను, వైజ్ఞానికంగాను, ఆధ్యాత్మికంగాను,

బలవత్తరంగాను వృద్ధిపొందజాలవనే అభిప్రాయము విశ్వా
సముగల పట్టాభి ఆయుద్దేశాన్ని మనసులో బెట్టుకొని
1911 - 1912మధ్యలో అనగా ఇప్పటికి ఇంచుమించుగా
ముప్పదిరెండేండ్ల క్రిందట ప్రత్యేకాంధ్ర రాష్ట్రముయొక్క-
అవశ్యకతనునిరూపిస్తు ఆంధ్రరాష్ట్రము అవసరమా కాదా
(Anpdra Provinse for against)అనే గ్రంథం విశ్వసనీయము
లైన ప్రమాణాలతో వ్రాశాడు.

మనదేశంలోని ఆంధ్రనాయకులు చాలామంది సమ
యానుకూలముగా అవసరం వచ్చినప్పుడు ప్రత్యేకరాష్ట్ర
నిర్మాణావశ్యకతనుగూర్చి యనేకవిధములుగా ప్రబోధంచేస్తూ
నేవున్నారు. ఈముప్పదియైదేండ్లనుండీ కాని ఆ వుద్యమ చేతనో
మందుతిన్నపామల్లా మందకొడిగానే వుందిగాని రెచ్చిల్ల లేదు.
మనదేశంలో కాంగ్రెసువారు మంత్రిపదవులను స్వీకరించిన
తర్వాత ప్రత్యేకాంధ్రరాష్ట్రనిర్మాణావశ్యకతే విషయమై
శాసనసభలోనొకతీర్మానంచేశారు. అది గవర్నరు సమ్మ
ఖాన్ని జరిగింది. శ్రీ మద్రాసుగవర్నరుకూడా సుముఖంగానే
వున్నాడు. అది ఫలితంలోకివచ్చేసరికి గడ్డుగేది ఐపోయింది.
దీనికికారణం అరవల అడ్డుకో లంటున్నారు. నిజానికదికూడా
ఆలోచించవలసిందే ప్రత్యేకాంధ్రరాష్ట్రమేర్పడితే ఇప్పుడు
ఆంధ్రదేశాదాయంలోంచి తమిళదేశానికి ఖర్చుపెట్టే వాలుగో
వంతు సున్నఅయిపోతుంది. పైగా చాలామంది అరవవాళ్ళ

ఉద్యోగాలు లభించవు. ఇలాంటినష్టాలు ఎన్నో వున్నాయి. ఈ విషయంలో అప్పటి కాంగ్రెసుప్రధానమంత్రియైన రాజగోపాలాచారిగారిని ఎవరో నమ్మకున్న చేశాడని ఆంధ్రుల్లో చాలా మందికి అనుమానం వుంది. రాజగోపాలాచారిగారని నిర్ధారణగా చెప్పలేముగాని ముత్త్యాని కవరులో తమిళనాయకులే అయివుంటారు. సందేహం లేదు.

ఆంధ్రరాష్ట్రమునకు తగిలే ఎదురుదెబ్బలు ఒక్క తమిళులమీదనే తోసెయ్యడంకూడా న్యాయంకాదు. మన తెలుగువారిలోకూడా చాలామంది పదవీవ్యామోహపాశబద్ధులై పదవులు ప్రాప్తించగానే ఆంధ్రరాష్ట్రప్రబోధాగ్ని మీద నీళ్ళు చల్లుతూవచ్చారు. ఏనోళ్ళతో కావాలని దబ్బావాయించారో ఆనోళ్ళతోనే కొన్నిచోట్ల వ్యతిరేకులుగాను, కొన్నిచోట్ల మౌనులుగాను ఉంటూవచ్చారు. పట్టాభిమాత్రం ఆయన భావాలనిమార్చుకోలేదుగాని భీమాకంపెనీవగైరా సంస్థల ప్రచారంమీద బడిపోయి తగినసమయంలో దీనివంక చూడలేదు. ఇతడు కొంతకాలం ఆంధ్రరాష్ట్రసంఘానికి అధ్యక్షుడుగా వుండి మిగుల నేర్పుతో రాష్ట్రవ్యవహారాలు చక్కబెడుతూ వచ్చాడు.

ప్రథమాంధ్రమహాసభ గుంటూరుజిల్లాయందలి బాపట్ల పురమున జరిగింది. ఆసభకు కీ. శే. బయ్యా నరసింహేశ్వర

శర్మగారు అధ్యక్షులుగావుండి బహుశ్రద్ధగా కార్యక్రమం నడిపి ఏవో తీర్మానాలు చేసారు. అప్పటినుంచి యేటేటా జరుగుతూవచ్చిన ఆంధ్రరాష్ట్రమునందలి కాంగ్రెసుసభలలోను హాజరయ్యేవాడు పట్టాభి అతి శుష్కమైన దృష్టిగా గోళ్ళుగిల్లుకుంటూ కూర్చొనేవాడు. ఏదో ఒకపని చేస్తూ వుండేవాడు. అక్కడ ఆంధ్ర మహాసభలలో జరిగే కార్యక్రమాలలో నాయకత్వం వహించి పనిచేస్తూ వచ్చాడు. దీనివలన పట్టాభికి ప్రత్యేకాంధ్రరాష్ట్రమంటె యెంత వాంఛవుండేదోచూడండి. 1928 సంవత్సరములో ఏర్పడిన భాషాప్రయుక్త రాష్ట్రవిభజనసంఘానికి అధ్యక్షునిగా వుండి మనరాష్ట్రోద్యమానికి బలం చేకూరుస్తూనే వచ్చాడు.

అయితేనేమి ముప్పదిసంవత్సరాలనుండి ప్రయత్నం చేస్తూవున్న ప్రత్యేకాంధ్రరాష్ట్రసమస్య చల్లబడిపోయింది. అంతట్లోకే విజయనగరం కుమారరాజావారును ప్రస్తుతం సంయుక్తరాష్ట్రాల శాసనసభాసభ్యులును, వారణాసీనగరనివాసులును ఆంధ్రాభిమానులు నైన సర్. విజయాగారు ఆంధ్రరాష్ట్ర సంఘాధ్యక్షులై యీనాలుగేండ్లలోను ఆంధ్రదేశమంతా పర్యటనం చేసి ఆంధ్రులలో రాష్ట్రవాంఛను ఇబ్బడి చేయగలిగినారు. త్వరితకాలంలోనే ప్రత్యేకరాష్ట్రసిద్ధి కలుగబోతుందనే ఆశారేఖలు ఆమహాశయుని ప్రయత్నాఫలితములుగా కనబడుతున్నాయి. ఇంతకీ ఆంధ్రుల అదృష్టం ఎలావుందో?

ఉపసంహారము.

పట్టాభిగారివద్ద లోగడ చెప్పబడిన ప్రజ్ఞలేగాక మరో ప్రత్యేకగుణంకూడా ఆయనలో మూర్తీభవించి ఉంది. ఈ కాలంలో ఒక్క మహాలోభులకేతక్క తక్కినవా రెవ్వరూ దాన్ని చేపట్టరు. అంతమాత్రంచేత పట్టాభిగారు లోభి యని శంకించడానికైనా వీలు లేదు. పట్టాభిగారి పొదుపరితనానికి లోభుల పొదుపరితనానికి హస్తిమశకాంతరం తేడావుంటుంది. లోభులు వాళ్ళు తినరు. ఒకళ్ళకి పెట్టరు. తినేవాళ్ళనిచూస్తే వాళ్ళకి తల తిరుగుతుంది. ఇతరులకు పెట్టేవాళ్ళని చూస్తే ఒడలు కంపరం పోస్తుంది. పట్టాభిపొదుపు అలాంటిది గాదు. దానిలో కూడా విజ్ఞానము ప్రతిభా ఉంది. అయితే యీకాలములో దుబారాఖర్చులు చేసేవారూ, బడాయికోరులూ, దివాలాసాచ్చాలూ దాన్ని విపరీతభావంతోను, యీసడింపుతోను, ఆయన్ను లోభి అనుకోవలసిందేగాని ప్రపంచజ్ఞానం సంసార లక్షణాలు గలవా డెవ్వడూ అనడు. అనలేడు. ఒకవేళ అన్నాడా వాడు శుద్ధమూర్ఖుడు.

పట్టాభి పొదుపరి అనకుండా వుండలేము. ఆపొదుపు లోనూ కూడా యెంతచమత్కారమో, ఎంతసహనమో, ఎంత విజ్ఞానమున్నదో యోచించండి. ఆయనకు నిష్ప్రయోజన మైనవస్తు వేదీవుండదు. ఏవస్తువు నెన్నివిధాలుగా ఉపయోగించు

కోవచ్చునో అనడాన్కి ఉత్తమ కలవడంగా. ఇతరులెవరికి అలవడడం కష్టసాధ్యం ఆయన యేదో సభకు వెళ్ళి వచ్చేటప్పుడుగాని నాన ప్రతివాదముల నాలకిస్తూ యున్నప్పుడు ముఖ్యవిషయాలను తన చేతులోవున్న వార్తాపత్రిక అంచులమీద రెండువైపుల కాళీ స్థలంలో వ్రాస్తారు. తాను హోటలునుంచి తెప్పించుకొన్న ఇడ్లీపొట్లాలనికట్టిన దారమును జాగ్రత్తగావిప్పి పని కాగితాలు కట్టుకోవడాని కొకసారి జాగ్రత్తగా పెడతారు. పొట్లం కట్టిన కాకితాన్ని జిడ్డు చేతులు తుడుచుకునేందుకు ఒక సారి నిక్షేపం చేయిస్తారు. పొట్లం తామరాకును దొడ్డిలో తొట్టిలో నిల్వచేయించి వాటిని, జిడ్డు తుడిచిన కాగితాలను గుండ్రని గుగ్గిళ్ళుడకేసే పొయికింద మంటకుపయోగింప చేస్తుంటారు. ఆయనకు వచ్చిన పోస్టుకవర్లను విడదీసి బుక్కుబైండుళ్ళకుపయోగిస్తారు.

అయితే పట్టాభి మొదటినుంచీ కష్టముల కలవాటు పడినవాడూ మితవ్యయంతో జీవయాత్రను సాగించుటకలవాటు పడినవాడు అనడంచేత ఆఅభ్యాసమాత్రసక్తే కార్పణ్యమంటునైనా సహజస్వభావం కానందుచేత పిసినలేదు. పిసిన సనసంటకూ లేదు. ఇదంతా యెందుకు? కోట్లాది అర్బుదాల రాబడి వచ్చే ప్రభుత్వంవారు యుద్ధపరిస్థితులవల్ల వస్తువులన్ని కరవై పోయిన తర్వాత సినీమాలద్వారా వార్తాపత్రికల్లోనూ పట్టాభిగారి మార్గాన్నే మరొకవిధంగా ప్రచారం సాగించడం లేదా?

ఆదినుంచి ఆంధ్రులందరూ కాంగ్రెసు 'నో-ఛేంజిపార్టీ'లోనే ఉండేవారు. పట్టాభిగారు పలువిధంబులైన సంస్థలలో తలమార్చి, [illegible] సమాయమునిప్పనప్పుడు త్యాగం చూపించడంమాన లేదు. [illegible] ప్రారంభింపగానే [illegible] ముందంజ వేసిన త్యాగమహాసమరంలో దూకినవారు పట్టాభి. 1942 ఆగస్టులో కాంగ్రెసుమహాసభ చేసిన తీర్మానాన్ని అనుసరించి ప్రభుత్వంవారు గాంధీప్రభృతులను నిర్బంధంలో వుంచినట్లుగానే ఆంధ్రనాయకమణియైన పట్టాభిని కూడా వుంచారు. దేశస్వాతంత్ర్య సమరయోధులకు కారాగారవాసము కష్టానుభవము యెప్పుడూ తప్పవుగదా?

పట్టాభిగారి మేధాసంపత్తి, సమయజ్ఞత, విషయవివేచనా సామర్థ్యము, రచనాకౌశలము, వాక్పటిమ, విమర్శనానైపుణి [illegible] నాయకునిగా చేసినవి అనుకోవాలి. ఆయనకున్న విజ్ఞానానికి, వైదుష్యమునకు, ఉత్సాహానికి, నిర్మాగమా[illegible]నికి, ధైర్యానికి అతడు ఇంగ్లాండు అమెరికా మొదలైన విదేశాలకు వెళ్ళి, హిందూదేశస్వాతంత్ర్యమును గూర్చి హిందూదేశ స్థితిగతులను గూర్చి యక్కడ ప్రచారం సాగించియుంటే అంతర్జాతీయప్రఖ్యాత యశోవిశాలురైన మనదేశ నాయకులలో [illegible] ప్రఖ్యాతినొంది భారతదేశము [illegible] కీర్తిప్రతిష్ఠలను ఖండఖండాంతరాల్లో చిరస్థాయిగా ఉండేటట్లు చేయగలిగేవారు. ఆయన కట్టి అభిలాష లేకపోయింది. అది భారతీయుల దురదృష్టమే అనాలి.

ఈవిధంగా సమాజానికి ఎనలేని దేశసేవ చేసి దేశసేవకాగ్రే గణ్యుడని, ఆంధ్రనాయకుడని, మహామేధావి యని పేరుగాంచిన పట్టాభివంటి విజ్ఞానవంతుని ఆంధ్రుడు కనుకనే ఇంతవరకు దేశీయమహాసభాధ్యక్షునిగాను అలంకరించే యోగ్యత లేక పోయింది. 1939 లో అధ్యక్షపదవికి మహాత్ముడు పట్టాభిని పెద్దలంతా కలిసి నిలబెడితే దేశ దౌర్భాగ్యంవల్ల కాంగ్రెసులో చీలి కలువచ్చి వంగ దేశీయుడైన సుభాసుబోసును ఎక్కువమంది కలిసి కుట్రలు పన్ని గెలిపించి గద్దెనెక్కించారు. పట్టాభి అప్పటికీ యిప్పటికీ నిష్కామమైన దేశసేవకుడే ...

అఖిలవిజ్ఞానసంపన్న సమున్నతుండు
తెనుగువిజ్ఞానదీప్తికి దీటురాయి
తెనుగు తేజంబు నల్ దెసల్ తేజరిల్ల
దివిటివేసిన పట్టాభిదివ్యమూర్తి.

సంపూర్ణము.

శ్రీ శారదాముద్రణాలయము, భట్నవిల్లి ఈ. జి. 81.
పునర్ముద్రణము, ప్రతులు: 1000.